

ఏప్రిల్ 2023

రు.20/-

# చైతన్యం

సంకల్ప బలం

సామాజిక విలువల మాసపత్రిక


वंदेभारत
EXPRESS






# చైతన్యం

సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

ఏప్రిల్ 2023

వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**

సంపుటి -12 సంచిక - 7


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| పూరీ జగన్నాధస్వామి వైభవం | 8 |
| ఒక శ్లోకం ఒక కథ | 12 |
| ఆరని జ్యోతి | 14 |
| చెప్పాల్సిన మాట | 15 |
| మరో మహాత్మ | 18 |
| పుష్కర స్నానం కరిష్యే | 19 |
| గళ్ళనుడి కట్టు | 25 |
| హితోక్తులు | 27 |
| కవి పుస్తక శిల్పి తాళ్ళపల్లి | 28 |
| మనం ఎక్కడనుంచి వచ్చేం | 32 |
| సుధా మూర్తి | 35 |
| ఛందస్సులో గణితం | 38 |
| సదా చందన ....సింహాచలం | 46 |
| చమత్కార వాక్కు | 49 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

## రోహిణీ కార్తె ముందే వచ్చిందా ?

## తెలుగు రాష్ట్రాల్లో 44. 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు

భానుడి తీవ్రతకు తెలుగు రాష్ట్రాల ప్రజలు బయటకి రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలను బయటకు రావద్దని డాక్టర్లు చెబుతున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఇళ్లల్లోనే ఉండి, చల్లని పానీయాలు తీసుకుంటూ ఆరోగ్యం కాపాడుకోవలసిందిగా చెబుతున్నారు. ఉత్తర తెలంగాణాలో 11 జిల్లాల్లో 44 డిగ్రీల పైన ఉష్ణోగ్రతలు నమోదవడంతో, వడదెబ్బ తగిలి ముగ్గురు మృతి చెందారు. 21 నుండి 25 వరకు కొంత ఉపశమనం లభించవచ్చని, ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల లోపే నమోదుకు అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## మనవడికి గ్రాడ్యుయేషన్ పట్టా

కేసీఆర్ మనవడు హిమాన్షు పట్టా అందుకునే కార్యక్రమానికి స్వయంగా ముఖ్యమంత్రి, దంపతులు, కేటీఆర్ దంపతులు, హిమాంశు సోదరి హాజరయ్యారు. పట్టా అందుకుంటున్న సమయంలో చప్పట్లతో సంతోషం ప్రకటించారు. తరువాత నేరుగా తాత కేసీఆర్ వద్దకు వచ్చి పట్టాలు అందించి, ఆశీస్సులు తీసుకున్నాడు..

## కొత్త సచివాలయానికి పటిష్ట భద్రత

తెలంగాణా సచివాలయం భద్రత చేతులు మారబోతోంది. ప్రస్తుతం ఈ వ్యవహారాల్ని ప్రత్యేక భద్రతా దళం (ఎస్ పీ ఎఫ్ పర్యవేక్షిస్తుండగా, ఇకపై రాష్ట్ర స్పెషల్ పోలీస్ (టీ ఎస్ ఎస్ పీ ) చేతుల్లోకి రాబోతోంది. ప్రస్తుతం దాదాపు 100 మంది ఎస్ పీ ఎఫ్ సిబ్బందితో భద్రతా కొనసాగుతుండగా కొత్త సచివాలయంలో 650 మందికి పైగా పహారా కాయనున్నారు.

## బార్ కోడ్ పాస్ అనుమతి

సచివాలయానికి వచ్చే సామాన్యులకు ముందస్తు అనుమతి ఉంటే తప్పలోపలికి వెళ్లే వీల్లేదు. వారు సచివాలయంలో ఏ బ్లాక్ ను సందర్శించాలో అక్కడికి మాత్రమే వెళ్లే ఏర్పాటు చేస్తున్నారు.

## గెలిచి హ్యాట్రిక్ కొట్టేది భారాసయే

భాజాపా, కాంగ్రెస్ వాళ్ళు ఎన్ని ట్రిక్కులు చేసినా వచ్చే ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ కొట్టేది భారాసయే . భాజాపాది గన్ కల్చర్ అయితే, భారాసాది అగ్రికల్చర్, భారాసావి పథకాలు, పనులు. భాజాపావి కుట్రలు, పన్నాగాలు. పేపర్ లీక్ చేసి, విద్యార్థుల జీవితాలతో కూడా భాజాపా రాజకీయం చేస్తోంది అని 36 కోట్లతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రి కి శంఖుస్థాపన చేస్తూ, మంగళవారం హరీష్ రావు అన్నారు.

## మోదీ హయాంలో వారసత్వ సంపద

ప్రధానమంత్రి మోదీ హయాంలో తెలంగాణ చారిత్రక సాంస్కృతిక, వారసత్వ సంపద కు సరైన గౌరవం దక్కుతోందని, రూ 610 కోట్లతో తెలంగాణ చారిత్రక సంపద పరిరక్షణ, సంస్కృతీ సాంప్రదాయాలకు మోదీ హయాంలో కృషి జరుగుతున్నట్లు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

## మనమే No 1.

ప్రపంచంలో జనాభాలో మొదటి స్థానం మనదే. భారతదేశం జనాభాలో చైనాను వెనక్కి నెట్టి, 142. 86 కోట్ల మందితో అగ్రస్థానానికి చేరింది. 142. 57 కోట్లతో చైనా రెండో స్థానంలో ఉంది. 2050 నాటికి మన జనాభా 166 కోట్లు ఉండచ్చని ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశంగా భారత దేశం ఉంటే, దేశంలో ఆరో స్థానంలో నిలిచిన భాగ్య నగరం.

రాష్ట్ర రాజధాని హైదరాబాదు 1. 05 కోట్లు దాటి, దేశంలో ఆరో స్థానం, ప్రపంచంలో 34 వ స్థానం లో ఉందని ఐక్య రాజ్య సమితి జనాభా విభాగం అంచనా వేసింది. ఈ ఏడాది చివరకు 1. 08 కోట్లకు చేరనుందని తెలిపింది. పట్టణీకరణతో జనాభాలో మూడో వంతు రాజధానిలోనే ఉంటోంది. జనాభా పెరుగుద-

లతో సవాళ్లతో పాటు అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. హైదరాబాదులో 40 మంది సెంటీ మిలియనీర్లు, ఐదుగురు బిలియనీర్లు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. 100 మిలియన్ అమెరికా డాలర్ల (రు. 822 కోట్లు ) కంటే ఎక్కువ సంపద ఉన్న వ్యక్తులు సెంటీ మిలియనీర్లుగా, ఒక బిలియన్ డాలర్ ( రూ 8,225 కో)ట్ల కంటే ఎక్కువ సంపద ఉంటే బిలియనీర్ గా పరిగణిస్తారు.

ఎంసెట్ లో ఇంటర్ మార్కుల వెయిటేజీ రద్దు

తెలంగాణా ఎంసెట్ లో ఈ సారి నుంచి ఇంటర్ మార్కులకు 25 శాతం వెయిటేజీ ని శాశ్వతంగా రద్దు చేస్తూ, విద్యాశాఖ బుధవారం ఏప్రిల్ 20న ఉత్తర్వులు జారీ చేసింది. క ముందు ఎంసెట్ లో వచ్చిన మార్కుల ఆధారంగానే రాంకు కేటాయిస్తారు .

తెలంగాణా సర్కార్ గుడ్ న్యూస్

అక్రిడేటెడ్ మహిళా జర్నలిస్టులకు ఫ్రీ మెడికల్ క్యాంప్ - 10 రోజుల పాటు

మహిళా జర్నలిస్టుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసింది.హైదరాబా-ద్ లోని మాసబ్ ట్యాంక్ దగ్గర ఉన్న ఐ అండ్ పీఆర్ ఆఫీస్ లో ఉచిత వైద్య శిబిరాన్ని సీ.ఎస్. శాంతి కుమారి ప్రారంభించారు. మంత్రి కేటీఆర్ ఆదేశాలతో మహిళా జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సీఎస్ చెప్పారు. 35 ఏళ్లు దాటిన ప్రతి మహిళా జనరల్ చెకప్ చేయించుకోవాలని శాంతి కుమారి సూచించారు. అక్రిడేషన్ ఉన్న వారు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవా-లని సూచించారు. హైదరాబాద్ తో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో పని చేసే మహిళ జర్నలిస్టులు ఉచిత వైద్య శిబిరానికి రావొచ్చని చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరం మార్చి 28 నుంచి ఏప్రిల్ 9 వరకు నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య శిబిరంలో మహిళా జర్నలిస్టుల కోసం breakfast, lunch ఏర్పాటు చేశారు. అవసరమైన పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు.

సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ అర్వింద్ కుమార్, DPRO శ్రీమతి యామిని ఆధ్వర్యంలో వైద్య శిబిరం చేసి, రక్త పరీక్షలు (సీబీపీ), రక్తంలో చక్కెర, డయాబెటిక్ పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్, కాల్షియం, మూత్ర పరీక్షలు, విటమిన్ బి 12, డి 3 తో పాటు ఈసీజీ, ఎక్స్-రే, అల్ట్రాసోనోగ్రఫీ, మామోగ్రామ్, పాప్ స్మియర్ అండ్ స్క్రీనింగ్ పరీక్షలు ఉన్నాయి. వీటితో పాటు వైద్య శిబిరంలో కంటి స్క్రీనింగ్, దంత పరీక్షలు, గైనకాలజీ పరీక్షలు కూడా నిర్వహించారు.

గుర్తింపు పొందిన జర్నలిస్టులుగా రాష్ట్ర స్థాయిలో పనిచేస్తున్న మహిళలందరూ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు చెందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే తర్వాత అక్రిడేషన్ కార్డు లేనివారు కూడా వచ్చి చేయించుకోవచ్చని చెప్పగా, మహిళా జర్నలిస్టులు రోజుకి సుమారుగా 60, 70 మంది చేయించుకున్నారు.

ప్రభుత్వం నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళా జర్నలిస్టులు చాలా సంతోషం వ్యక్తం చేశారు.

సికింద్రాబాద్-తిరుపతి మధ్య వీబీ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, శనివారం, కొత్త దానిని ప్రారంభించారు. వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు సికింద్రాబాద్ (తెలంగాణ) తిరుపతికి (ఆంధ్రప్రదేశ్). సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సెమీ-హై-స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సెమీ-హై-స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు రెండు నగరాల మధ్య 660 కిలోమీటర్లను 8 గంటల 30 నిమిషాల్లో కవర్ చేస్తుంది, ఇది మునుపటి కంటే మూడు గంటల 20 నిమిషాల వేగంతో ఉంటుంది. ఇది భారతదేశంలో ప్రారంభించబడిన 13వ వందే భారత్ ఎక్స్‌ప్రెస్. ప్రారంభానికి ముందు, ప్రధాని మోదీ శుక్రవారం మాట్లాడుతూ, "వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సౌకర్యం మరియు కనెక్టివిటీకి పర్యాయపదం. సికింద్రాబాద్ మరియు తిరుపతి మధ్య రైలు

పర్యాటకానికి, ముఖ్యంగా ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రయోజనం చేకూరుస్తుంది. ఇది ఆర్థిక వృద్ధిని కూడా పెంచుతుంది."

**దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ**

**జాతి గర్వించేలా అంబేద్కర్ విగ్రహావిష్కరణ**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల భారీ విగ్రహాన్ని సీఎం కేసీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అంబేడ్కర్ మనవడు ప్రకాష్ అంబేడ్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు బౌద్ధ మత గురువులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విగ్రహావిష్కరణకు ముందు బౌద్ధ మతగురువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహంపై హెలికాప్టర్లతో పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా జై భీమ్ నినాదాలతో హోరెత్తి పోయింది. విగ్రహావిష్కరణకు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చారు. అంతకు ముందు ప్రకాశ్ అంబేడ్కర్ ను సీఎం కేసీఆర్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సీఎం కేసీఆర్‌తో కలిసి ఆయన భోజనం చేశారు. అక్కడి నుంచి అంబేడ్కర్ బయలు దేరారు. వారితో పాటు పలువురు మంత్రులు కూడా వెళ్లారు. అక్కడ బీఆర్ఎస్ నేతలకు ప్రకాశ్ అంబేడ్కర్ ను సీఎం కేసీఆర్ పరిచయం చేశారు. అన్ని నియోజక వర్గాల నుంచి ప్రజల వచ్చేందుకు 750 బస్సులను బీఆర్ఎస్ ఏర్పాటు చేసింది. విగ్రహావిష్కరణ తర్వాత బహిరంగ సభను నిర్వహించారు.

అంబేడ్కర్...! ఆ పేరు వింటే చాలు కోట్లాది మందికి ధైర్యం.. ఆయన విగ్రహాన్ని చూస్తే చాలు మరెంతోమందికి భరోసా. అలాంటి విగ్రహాలు దేశమంతా అనేకం. వాటన్నింటిని మించి 125 అడుగుల భారీ విగ్రహం హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఆవిష్కృతం అవడంతో ప్రజల ఆనందానికి అవధులు లేవు.

ఏడేళ్ల క్రితం మెదిలిన ఆలోచనకు అనుగుణంగా అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ప్రారంభించబడింది. అంబేడ్కర్ జయంతి రోజున నగరం నడిబొడ్డున ఈ భారీ విగ్రహం ఠీవిగా దర్శన మిచ్చింది. ఆకాశమంత అంబేడ్కరుడికి జీవం పోసింది ఈ 98 ఏళ్ల విశ్వకర్మే.. ఈయన చేతులు ఎన్నో అద్భుతాలు చేశాయి..

దేశంలో ఎక్కడ అత్యంత భారీ స్థాయి విగ్రహం కనిపించినా.. అది చరిత్రను నిలువెత్తు సాక్ష్యంగా అనిపించినా.. అది ఆయన సృష్టే. ఆయనే మహారాష్ట్రకు చెందిన స్థపతి రాంజీ. 98 ఏళ్ల వయసున్న ఈ విశ్వకర్మే. మహారాష్ట్రలోని ధూలె జిల్లాలోని గోండూరు గ్రామానికి చెందిన స్థపతి రాంజీ సుతార్.. చేతిలో జీవం పోసుకున్న అత్యంత భారీ స్థాయి విగ్రహాల లిస్ట్ తెలిస్తే.. నోరెళ్లబెట్టకతప్పదు. ఎక్కడ చరిత్ర నిటారుగా తలెత్తుకుని.. ఠీవీగా నిలబడి చూస్తుందో.. అక్కడ స్థపతి రాంజీ సుతార్ చేతిలో జీవం పోసుకున్న విగ్రహం ఉంటుంది అనేంతగా.. ప్రసిద్ధి చెందారు. స్టాట్యూ ఆఫ్ యూనిటీకి నిదర్శనంగా ప్రపంచంలోనే అతిపెద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరించింది కూడా స్థపతి రాంజీ సుతారే. అయితే.. సుతార్ నిర్మించిన ఎన్నో విగ్రహాలు, ప్రతిమలు దేశంలోనే కాకుండా విదేశాలకు తరలివెళ్లి.. అక్కడ మన చరిత్రను అక్కడ మన చరిత్రను తలెత్తుకునేలా చేస్తున్నాయి. ఓ పక్క వడ గాడ్పులు, మరో పక్క కరోనా కేసులు, వేడెక్కుతున్న రాజకీయాలు. అన్నిటినీ అందరూ జాగ్రత్తగా ఎదుర్కొంటారు అని , అందరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని చైతన్యం సంకల్పబలం కోరుకుంటోంది.

సర్వే జానా సుఖినో భవంతు



తీగవరపు శాంతి

# అమెరికాలో పిల్లల చదువులు




ఇండియాలో పిల్లలు స్కూల్ కి వెళ్ళడం , అక్కడ క్లాస్ లో టీచర్ పాఠాలు చెప్పడం మాత్రమే తెలుసు మనకి . కాని అమెరికాలో క్లాసు లో ఎవరు పాఠాలు చెబుతున్నారో చూసారా? ఒక డాక్టరు. నిజంగానే డాక్టరు పాఠాలు చెబుతున్నారు. ఆమె డాక్టరు మాత్రమే కాదు, ఆ క్లాసులో ఆవిడ కొడుకు కూడా చదువుతున్నాడు. అందువల్ల అమెరికాలో ఇలా తల్లి దండ్రుల చేత పిల్లలకి అప్పుడప్పుడు పాఠాలు చెప్పమంటారు. పేరెంట్స్ చేసే వృత్తిలో గాని, ఏదైనా టాపిక్ మీద పిల్లలకు ఒక అరగంట ప్రెజంటేషన్ ఇస్తారు ఆ తల్లిదండ్రులు. మంచి మంచి టాపిక్స్ మీద పిల్లలకు చెబుతారు. తల్లిదండ్రులు ఏ విధంగా తమ జీవితాన్ని తీర్చి దిద్దుకుని వృద్ధిలోకి వచ్చారో చెబుతారు. పిల్లలకు ఆదర్శంగా ఉంటారు అని అలా తల్లిదండ్రుల చేత క్లాసులో ప్రెజెంటేషన్ ఇప్పిస్తారు.

ఎంత బావుందో చూసారా? ఇటువంటివి జరుపుతూ ఉండడం వల్ల, తల్లిదండ్రులు, పిల్లలూ అందరూ క్రమశిక్షణతో ఉండే అవకాశం కూడా ఉంటుంది. కుటుంబాలు కుడా ఆదర్శంగా ఉంటాయి. మన ఇండియాలో కూడా ఇటువంటి క్లాసులు ప్రారంభించాలని కోరుకుందామా!

# పూరి జగన్నాథ స్వామి  వైభవం

డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ



పూరి జగన్నాథుని రథయాత్ర తెలుగువారికి అత్యంత ప్రీతి పాత్రమైనది.కాని ఆ స్వామికి సంబంధించిన పురాణగాథ సంపూర్ణంగా కొద్దిమందికి మాత్రమే తెలుసు.

స్కాందపురాణాంతర్గతమైన జగన్నాథ క్షేత్ర మాహాత్మ్యాన్ని యథామూలంగా, సరళ, వ్యావహారిక భాషలో అనువదించి మన పాఠకులకు ప్రతి నెల అందిస్తున్నాము.   చదవండి, చదివించి మోక్షాన్ని పొందండి.

\- సంపాదకురాలు

**46.వ అధ్యాయం**

అక్షయ యాత్ర.

వైశాఖ శుద్ధ విదియ అర్ధరాత్రి సమయంలో చతురస్రాకారంలో ఒక మండపాన్ని నిర్మించాలి. వెల్లవేసి,తెల్లని వస్త్రాలతో అలంకరించాలి.చక్కగా మెట్లు ఏర్పాటు చేయాలి.మండపంపై ఒక ఆసనాన్ని ఏర్పాటు చేసి, దానిపై బంగారు పాత్ర ఉంచి, దానిపై తెల్లని వస్త్రాన్ని కప్పి ఉంచాలి.దానికి పశ్చిమ భాగంలో బ్రాహ్మణుడు కూర్చుని,ఇరవై ఐదుసార్లు ఒక గిన్నిలోకి గంధం తీయాలి.అందులో నల్లనూని వేసి మెత్తగా కలపాలి.

అగరు తీసుకొని  అందులో సగభాగం కుంకుమ, కుంకుమలో సగభాగం గుగ్గిలం తీసుకోవాలి. గుగ్గిలంతో సమానంగా కస్తూరి,కర్పూరం కలపాలి.కలిగొట్టు పుష్పాన్ని కలిపిన నీటితో పైవాటిని ముద్దగా కలపాలి. దానిపై కేతకి ఆకులు కప్పి,పట్టు వస్త్రం కప్పి ఉంచాలి.

ఆ పాత్రను సోమ మంత్రాన్ని చదువుతూ,గరుడ మంత్రంతో రక్షించాలి. ఉదయాన్నే స్వామి దగ్గరకు తీసుకు రావాలి.శంఖము,చామరం,గొడుగు పట్టుకొని ఊరేగిస్తూ స్వామిదగ్గరకు తీసుకు రావాలి.పైన కప్పి ఉంచిన వస్త్రాన్ని తీసివేయాలి. ఆ పాత్రలో ఉన్న గంధాన్ని మెత్తగా నూరి,స్వామికి మెల్లగా రాయాలి.



ఆసమయంలో భక్తులు జయ జయ ధ్వానాలు చేయాలి.ఉపనిషత్తులనుండి సూక్తాలు చదువుతూ ఉండాలి.గీత,వాద్య, నృత్యాలతో స్వామిని ఆనందపరచాలి.ఈవిధంగా ఉపచారాలు చేస్తూ



స్వామికి,సుభద్రకి బలరాముడికి గంధాన్ని రాయాలి. (1-16)

ఈ సమయంలో స్వామినిదర్శించుకొన్న వారికి తాపాలన్ని నశిస్తాయి.స్వామిని చక్కని పట్టు వస్త్రాలతో అలంకరించి,పుష్ప మాలలు వేసి,వివిధ రకా లైన పిండి వంటలు నైవేద్యంగా సమర్పించాలి.ఈ సమయంలో స్వామిని దర్శించిన వారికి పునర్జన్మ ఉండదు.

దక్షప్రజాపతి ఈ వ్రతాన్ని ఆరించి ,ప్రజలబాధలు పోగొట్టమని జనార్ధనుని ఈ విధంగా ప్రార్ధించాడు.

" ఓ దేవా! జగన్నాధా! సహజానందా!సంసార సాగరంలో మునిగి ఉన్న మమ్ములను రక్షించు.అనేక బాధలు అనుభవిస్తున్న ఈ ప్రజలపై అమృత వర్షాన్ని కురిపించు.కరుణ కురిపించు.కలియుగంలో ప్రజలను ఉద్ధరించడానికి నీలాద్రిపై నీవు అవతరించావు.వీరి పాపాలను నశింపచేయుటకు నీవే సమర్ధుడవు.నిన్ను దర్శించుకొంటే నాలుగు పురుషార్ధాలు సిద్ధిస్థాయి.

నిన్ను దర్శించుకొన్నవారు కర్మలు చేయ వలసిన పనిలేదు.ఆత్మజ్ఞానాన్ని పొందవలసిన పని లేదు.ఓ కృష్ణా! జయా,ఈశానా,అవ్యయా,నీకు జయం నాపై అనుగ్రహం చూపించి,వీరిని రక్షించు" అని ప్రార్ధించాడు.(17-31)



జగన్నాధుడు ప్రత్యక్షమయి" ఓ వత్సా! లే!నీవు కోరిన కోరిక దుర్లభమైనది. అయినా నా అనుగ్రహం వలన

తప్పకుండా నెరవేరుతుంది.ఈ అక్షయ యాత్ర భక్తితో చూసిన వారికి కోరిన కోరికలన్నీ తీరుతాయి.ఈ ఉత్సవం చేస్తే త్రితాపాలు నశిస్తాయి.నా అనుగ్రహం వలన నీకు ఈ కోరిక కలిగింది.గుడించా మొదలయిన పన్నెండు ఉత్సవాలు పరమ పావనమైనవి.ధర్మార్ధకామాలు లభిస్తాయి.ఈ యాత్రలు చూసిన వారు విష్ణు పదాన్ని పొందుతారు"అని పలికి స్వామి అంతర్ధాన మయ్యాడు. (17-42)

దక్ష ప్రజాపతి నీలాద్రిపై ఒక సంవత్సరం గడిపి, మహోత్సవాలు అన్ని చూసాడు.తరువాత కౌశికుని కులంలో జన్మించి,యాగాలు ఎలాచేయాలో ప్రజలకు తెలియబరిచాడు.

స్వామి యాత్రలను దర్శించుకొన్నవారికి ముక్తి లభిస్తుంది.కోరిన కోరికలు తీరుతాయి. భవసాగరాన్ని దాటవచ్చు.కష్టమైనవ్రతాలు,యాగాలు,పూజలు చేయ వలసిన పనిలేదు. అష్టాంగయోగాలు చేయనక్కరలేదు. ఇక్కడ సముద్ర స్నానంచేసి, దారు రూపంలో ఉన్న స్వామిని దర్శించుకొంటేదేహబంధాలునశిస్తాయి.43-49

స్కాందపురాణంలోని వైష్ణవ ఖండంలోని పురుషోత్తమ క్షేత్రమాహాత్మ్యంలోని "అక్షయ యాత్ర " అను నలభై ఆరవ అధ్యాయం సమాప్తం.



# ఒక శ్లోకం - ఒక కథ



"మీరు పక్కా పక్షపాతపరులు. ఎంతంటే, పక్షపాతం చేస్తున్నట్టు అందరికీ తెలిసినా, మీరేమీ చలించరు. పైకి పెద్ద ఉపాధ్యాయులు. ఫస్ట్ న్యాయంగా మా అబ్బాయికి రావాలి. కానీ, మీరు ఎందుకూ పనికిరాని, గుడ్డిగవ్వకి కొరగాని ఆ సత్తిగాడికి ఇచ్చారు. నేను పుట్టాక ఇంత పక్షపాతంగా వ్యవహరించడం ఏనాడూ చూడలేదు", అక్కసునంతా మాటల్లోనే నింపి అన్నాడు సుందరరామయ్య. చుట్టూ చాలామంది జనాలున్నారు. విద్యార్థులూ ఉన్నారు. కృష్ణమూర్తి మాస్టారి చిరునవ్వు చెదరలేదు.

"సుందరరామయ్యా.. నీ మాటలు చాలా కటువుగా, అనర్థవంతంగా ఉన్నాయి. మాస్టారి తీర్పంటే సుప్రీం కోర్టు లాంటిది. ఆయన ఒకరికి ఫస్ట్ ప్రయిజు ఇచ్చారంటే దానికి అనేకానేక కారణాలుంటాయి. అనసరంగా ఎందుకు మాట్లాడతావు? అయినా ఒక విద్యార్థికి తండ్రిగా గురువుతో ప్రవర్తించవలసిన విధానం ఇదేనా?" మందలించాడు వేంకటేశ్వర్లు.

"నా కొడుకు అన్నిట్లోనూ ప్రథముడే. కానీ ఈ కృష్ణమూర్తి అన్యాయం చేశాడు. ఇదే నీ కొడుక్కి జరిగితే నువ్వు అడగవా?" కోపంగా అన్నాడు సుందరరామయ్య.

"అయితే ఇప్పుడేం చెయ్యమంటావ్?" చికాగ్గా అన్నాడు వేంకటరత్నం మాస్టారు.

"మర్యాదగా నా కొడుకే ఫస్ట్ అని మళ్ళీ మీరు అందరిముందూ ప్రకటించాలి. అంతే కాదు, నా కొడుక్కి క్షమార్పణ చెప్పాలి!!" మొండిగా అన్నాడు సుందరరామయ్య. అతనో పెద్ద భూస్వామి. ఊరికి ప్రెసిడెంటే కాక, మినిస్టర్లతోటీ, అధికారులతోటీ పరిచయాలు, లావాదేవీలు ఉన్నవాడు.

"క్షమార్పణా ....అదీ ఉపాధ్యాయుడు విద్యార్థికి చెప్పాలా?" షాక్ తిని అన్నాడు వేంకటరత్నం.






"చెప్పకపోతే వ్యవహారం చాలా దూరం పోతుంది" కర్కశంగా అన్నాడు సుందరరామయ్య.

"మంచిది. రేపొద్దున్న విద్యార్థులందరినీ పిలిపించండి. నా నిర్ణయం అక్కడే చెబుతా" లేచారు కృష్ణమూర్తిగారు. విజయగర్వంతో నిలబడి జనాన్ని చూశారు సుందరరామయ్య, అతని కొడుకు సోమసుందరం.

*****

"ఆ సోమసుందరానికి నేను క్షమార్పణ చెప్పాలని ఇతని తండ్రి సుందరరామయ్య అంటున్నారు. క్షమార్పణ చెప్పమంటారా?" విద్యార్థులందరినీ ఉద్దేశించి అన్నారు కృష్ణమూర్తిగారు.

"వద్దు మాస్టారూ... ఆ సోమసుందరం ఒట్టి పొగరుబోతు. అన్ని పరీక్షల్లోనూ కాపీ కొట్టాడు. ఆటల్లోనూ మమ్మల్ని బెదిరించి గెలిచాడు. వాడికి ఒక్కడంటే ఒక్కడు కూడా స్నేహితుడనేవాడు లేడు. నోరు తెరిస్తే చాలు అబద్ధాలు. ఆడపిల్లల్ని కూడా సిగ్గులేకుండా మాట్లాడి ఏడిపిస్తాడు" ఒకరి తరవాత ఒకరు విద్యార్థులంతా నిజాలు అందరికీ వినబడేట్టు చెబుతూనే వున్నారు.ఒక్కక్క మాట వింటున్నకొద్దీ సుందరరామయ్య తల వాలుతూనే వుంది. సోమసుందరం ఇలా జరుగుతుందని ఊహించలేక అవాక్కయ్యాడు. కృష్ణమూర్తి మాస్టారు పిల్లలనందరినీ పంపించేశారు. సోమసుందరం, సుందరరామయి, మిగిలిన టీచర్సు మాత్రమే మిగిలున్నారు.

"సుందరరామయ్య గారూ, మౌక్తికమాలలో ఒక శ్లోకం వుంది.

**జలూకాజాలం చేతి ద్వేజాతే జలతో పితు**
**పూర్వాపహరత్య సృకసర్వం- పరప్రీణాతి నాశికాం**

అని.

దానికి అర్థం ఏమిటంటే జలగ, పద్మం రెండూ కూడా నీటి లోనే పుడతాయి. కానీ వీటి గుణాలు ఎంతో భిన్నమయినవి. జలగ నీటిలో దిగిన పశువుల్ని, మానవుల్ని పట్టి నెత్తురు పీల్చి బాధిస్తుంది. అదే నీటిలో ఉన్న పద్మం సువాసనల్ని వెదజల్లుతూ మనుషులకి ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. పరిమళాన్ని పంచుతుంది. అయ్యా సుందరామయ్యగారూ ఇప్పుడు మీరే నిర్ణయించండి. మీ కొడుకు జన్మంతా జలగలా ఇతరుల్ని పీడిస్తూ జనాల చేత అసహ్యాంపబడుతూ బతకాలా, పద్మంలా ఇతరులకు ప్రీతిపాత్రమై బతకాలా?" లేచారు కృష్ణమూర్తిగారు.

"క్షమించండి మాస్టారూ. జీవితంలో ఇక ఏనాడూ నా కొడుకుని గారంతో చెడగొట్టను. తిట్టినా కొట్టినా వాడిని సంస్కరించే భారం మీమీదే పెడుతున్నాను" కృష్ణమూర్తిగారి రెండు చేతులూ పట్టుకుని క్షమార్పణ కోరాడు సుందరరామయ్య.

మళ్ళీ కలుద్దాం,
మీ... భువనచంద్ర

# ఆరని జ్యోతి

అధర్మం చెలరేగుతున్న సమయంలో మానవ రూపంలో భూమ్మీదకి దుష్ట శిక్షణార్ధం
వచ్చిన మహనీయుడవు నీవు
అటువంటి మహనీయుల గురించి ఏమి రాయగలం ?
ఏమి చెప్పగలం?
మానవత్వానికి మరో రూపం మన అంబేద్కర్
"తల రాతలు " మార్చి మానవ జాతికి ప్రాణం పోసిన మహనీయుడు
బాల్యం అతన్ని కుదిపేసి చిదిపేసింది
అవమానాలు అతన్ని వెంటాడి వెంటాడి తరిమి కొట్టాయి
పంచ భూతాలు ప్రసాదించిన "నీరు" ని సైతం ముట్టనివ్వ లేదు
ఆ... మునీంద్రుడిని!
తన తపస్సు మానవాళికి ఊపిరి పోసింది
అంటరాని తనాన్ని కనుచూపు మేరలో కనిపించకుండా తరిమి కొట్టిన సామాజిక వీరుడు
శ్రీ అంబేద్కర్
తన హృదయాంతరాలలో నుండి పెల్లుబికిన అక్షర సుమాలు
భారత రాజ్యాంగాన్ని నిర్మించాయి
లేకుంటే దళిత వాడల్లో వీధి వీధినా రక్తపు ధారలు సెలయేరులై ప్రవహించేవి
సమానత్వానికై పోరాటంలో అలుపెరుగని ఆ.. మహనీయునికి
యావత్ ప్రపంచం నీరాజనం పలుకుతోంది
కోట్లాది హృదయాలలో కొలువైన అంబేద్కర్ "ఆరని జ్యోతి"
ఆయన భారత రత్నేకాదు!
భావి తరాలకు "భగవంతుడు కూడా."

...... o ......

చివటం సుబ్బారావు

# చెప్పాల్సిన మాట



ఎలెక్ట్రాన్

ఆనందమూర్తి దంపతులు కొత్తగా పెళ్ళైన తమ కూతురి కాపురం గత ఆర్నెల్లుగా ఎలా సాగుతోందో చూడ్డంకోసం, ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, అరసవిల్లి నుంచి తెలంగాణ హైదారాబాద్ వెళ్లారు. తలుపు తెరుచుకోగానే తల్లిదండ్రుల్ని చూసి ఆనందంగా ఒక్క ఎగురు ఎగిరి తల్లిని కౌగలించుకొంది కల్పలత. చూడగానే కన్నీరు పెట్టుకొని కౌగలించుకొంటుందన్న ఆశతో వెళ్ళిన కల్పలత తల్లి నిరాశ పడిపోయింది. కడుపు ఉబ్బెత్తుగా లేదన్న సంగతి కూడా గమనించి, ఇంకా నెల తప్పలేదన్న బాధకూడా కించిత్ కలిగింది.

అద్దెకున్న ఫ్లాట్ చూడచక్కగా ఉంది. అన్ని హంగులూ, వస్తువులూ ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి.

కూతురి అత్తమామలు అప్పటికి పదిరోజులక్రితమే తమ అల్లుడివద్దకు వెళ్లారన్న సంగతి తెలియగానే వీళ్లూ ఆలస్యం చేయక, వస్తున్నామని చెప్పకుండా వెంటనే బయలుదేరి హైదారాబాద్ చేరుకొన్నారు. అలా వెళ్ళినరోజు ఆదివారం కాబట్టి అల్లుడు ఆదినారాయణ ఇంట్లోనే ఉన్నాడు. అత్తమామల్ని గౌరవపూర్వకంగా పలకరించాడు. “మీరు రావడం చాలా సంతోషంగా ఉంది. బాగా అలిసినట్లు కనిపిస్తున్నారు. గీజర్ ఆన్ చేస్తాను. ముందుగా కాఫీ తాగి, తర్వాత స్నానం చేయండి. ఈ లోపుగా నేనలా ఓ అరగంట బయటకి పోయివస్తాను.”

కూతురి కళ్ళలో చూడవలసిన నిరాశా నిస్పృహలు అల్లుడి కళ్ళలో కనబడ్డంతో ఆనందమూర్తి శ్రీమతి శ్రీదేవమ్మ ఒకింత ఆశ్చర్య పడింది.

ఆదినారాయణ సంచీ తీసుకొని బయటకు వెళ్ళాడు. ఓ నలభై నిముషాల్లో సంచీనిండా కూరలతో, తిరిగి వచ్చాడు. ఓ అరకిలో నువ్వుల నూనె ప్యాకెట్టు, 100 గ్రాముల నేతి సీసా కూడా తీసుకు వచ్చాడు. సంచీ అందుకొని కల్పలత భర్తతో, ”మీరు మా నాన్నగారితో కబుర్లు చెబ్తూ కూర్చోండి. నేను అరగంటలో వంట పూర్తి చేస్తాను” అని తల్లిని జబ్బ పట్టుకొని కిచెన్ లోకి తీసుకుపోయింది. శ్రీదేవమ్మ ఒక మడతకుర్చీ



తీసుకొని కూర్చుంది.

"ఏమే కల్పా? మీ ఫ్లాట్ లో దేముడుగది కానీ, గూడు కానీ కనబడటల్లేదు!" అంది శ్రీదేవమ్మ.

"అమ్మా! నీ అల్లుడు నాస్తికుడు. నేను నిద్రలేవగానే ఆయనకి పాదనమస్కారం చేసి, అటుపైన అవే పాదాల్ని కుదిపి (గిల్లి) లేపుతాను. నాకు ఆయనే దేముడైనప్పుడు వేరే దేముడి గూడెందుకు?" అని కల్ప సమాధాన మిచ్చింది.

"మరి నీ అత్త మామలు ఏమీ అనలేదా?"

"వారు పడుకొనే గదిలో నైరుతిమూలగా ఓ ముక్కాలి పీటపై వినాయకుడి బొమ్మ ఏర్పాటు చేశాను. వత్తులదీపాలు పెడ్తే గోడలూ అవీ నూనె మరకలౌతాయని రెండు ఎలక్ట్రిక్ కుందులు అమర్చాను. స్విచ్ వెయ్యగానే దీపశిఖల్లాంటి చిన్న బల్బులు వెలుగుతాయి. వాళ్ళు వెళ్ళిన తర్వాత వాటినన్నిటినీ గదిలోనే అలమార్లో అడుగు అరలో దాచి పెట్టాను. నమ్మకం లేకపోతే వెళ్ళి చూడు." అంది.

"అలాగా? (అఘోరించినట్లుగానే ఉంది) దేవుణ్ణి ఈశాన్యం మూల పెట్టాలిగదా?

"అన్నిదిక్కులూ దేవుడివే అయినప్పుడు, ఈ విశ్వమంతా ఆయనే అయినప్పుడు. ఇటువంటి మూఢనమ్మకాలు పనికిరావని గరికపాటివారు తమ ప్రవచనాల్లో పలుమారులు చెబ్తూనే ఉంటారు కదా?. అత్తయ్యగారూ, మావయ్యగారు ప్రతినిత్యం ఆయన



ప్రవచనాలు వింటూనే ఉంటారు కాబట్టి వారేవిధమైన అభ్యంతరమూ తెలపలేదు.*

" సరే, వంటేమిటి చేస్తున్నావు?"

"అమ్మా, ఏదో చేస్తాను. నాపనికి అడ్డం తగలకుండా అలా కూర్చుని చూడు. ఎక్కడైనా తప్పులు చేస్తోంటే మట్టుకు చెప్పు,"అని కల్పలత వంటపని ప్రారంభించింది.

ఒక ఉల్లిపాయిని తీసుకొంది. పొరలు తీసి తరగబోతోంటే తల్లి అడ్డుకొంది. "నువ్వు కూరలూ అవీ తరిగేటప్పుడు ఉల్లిపాయాల్ని ఆఖరుగా తరుగు. లేకపోతే ఉల్లిఘాటుకు కళ్ళు మండి తర్వాతి కూరల తరుగుడు ఇబ్బందిగా ఉంటుంది."

కల్పలత "లేదమ్మా, కేవలం పొరలు తీశానంతే." అని సర్దుకొంది. తర్వాత కిలోడు దొండకాయలు తీసుకొని శుభ్రంగా కడిగి, ముప్పావుకిలో దొండకాయాల్ని నిలువుగా నాలుగు ముక్కలుగా చకచకా తరిగేసింది. తర్వాత రెండు పండు టమేటాల్ని కూడా నాలుగేసి ముక్కలుగా తరిగింది. రెండు వంకాయల్ని తీసుకొని ఎనిమిదేసి ముక్కలుగా తరిగింది. నాలుగు పచ్చి మిరపకాయాల్ని మూడేసి ముక్కలుగా తరిగింది. ఆఖరుగా ఆ ఒక్క ఉల్లిపాయినీ చిన్న చిన్నముక్కలుగా తరిగి, పంజాబీ డ్రెస్ కాబట్టి దుపట్టాతో కళ్ళు తుడుచుకొంది.

దొండకాయాల్ని తప్పించి మిగిలిన కూరముక్కలనన్నింటినీ, అరగుప్పెడు కందిపప్పునీ, ఒక గిన్నెలో వేసింది. ముప్పావు లీటరు నీళ్లు పోసి, చిటికెడు పసుపు జల్లీ, ప్రెషర్ కుక్కర్లో తగుపాటి నీళ్లుపోసి ఆ గిన్నెని కుక్కర్లో ఉంచి మూత మూసింది. గాస్ పొయ్యి ఎడమబర్నర్ని వెలిగించి దానిమీద కుక్కర్ని పెట్టింది. ఒక మూకుడులో ముప్పావుకిలో దొండకాయ ముక్కలు వేసి, నీళ్లుపోసి, కుడి బర్నర్ మీద ఉడికించింది. ముక్కలు పూర్తిగా ఉడక్కుండానే ఆ నీటిని ఒకగిన్నెలోకి తీసుకొని వేరుగా ఉంచింది. ముక్కల్ని ఓ పళ్ళెంలో ఉంచి మూకుడుని మళ్ళీ కుడి బర్నర్ మీద పెట్టి నీళ్ళతడి ఆవిరైపోయిన తర్వాత అర టీ స్పూనుడు నూనె వేసి, కాస్త వేడెక్కిన తర్వాత , టీస్పూన్ పోపు సామాను, పది కరివేపాకులూ వేసి, ఆవాలు చిటపటలాడిన తర్వాత ఉడికీ ఉడకని దొండకాయ ముక్కల్ని

మూకుడులో వేసి కలియబెట్టిం-ది. ఒక పదినిముషాల తర్వాత టీస్పూనుడు ఉప్పువేసి, కలియబెట్టి ఆ కూరని ఒక కాశిరోల్ లోకి తీసి మూత మూసింది.

రెండు ఈలలు వేసిన తర్వాత కుక్కర్ దించి చల్లార నిచ్చింది. కుక్కర్ మూత తీసి లోనున్న గిన్నె తీసి అందులో వార్చిన దొండకాయనీళ్లు కలిపింది. ఆ గిన్నెని మళ్ళీ ఎడమ బర్నర్ మీద పెట్టి, గోళీకాయంత చింత పండు తీసుకొని అందులో వేసింది., ఒక టీస్పూనుడేసి సాంబారుపొడి, ఉప్పూ వేసి మరిగించి, "అమ్మయ్య సాంబారైపోయింది. పెరుగు సిద్ధంగా ఉంది. భోజనం తయారీ. వాళ్ళిద్దర్నీ పిలు. వాళ్ళు వచ్చే లోగా అన్నీ డైనింగ్ టేబుల్ మీద సర్దుతాను," అంది కల్పలత.

"వేరుగా పప్పూ, పచ్చడీ అవీ ఏమి చెయ్యవా?" అంది తల్లి.

"మా అత్తగారు చేసిన కందిపొడి సీసా బల్ల మీద ఎప్పుడూ ఉంటుంది. ఇప్పుడు పచ్చళ్లు అవీ అంటే మీ కాలక్షేపమైపోతుంది."

నలుగురూ బల్లవద్ద కూర్చుని భోజనానికుపక్రమించారు. ఉన్నట్టుండి ఆదినారాయణ నేను "నూనె, నెయ్యి తీసుకొచ్చాను కదా? నూనెని ఓ చిన్న గిన్నెలోనూ, నెయ్యిని కరిగించి మరో గిన్నెలోను తీసుకొచ్చి పెట్టరాదూ?" అని అందామనుకొని ఆ ప్రయత్నం మానుకొన్నాడు. అల్లుడు నువ్వుల నూనె, వంద గ్రాముల నేతి ప్యాక్ తీసుకు రావడం కల్పలత తల్లి గమనించింది. ఆమె కూడా అందామనుకొని బావుండదని ఊరుకొంది."

అల్లుడి కిష్టమని గోంగూర పచ్చడి, అల్లంపచ్చడి తీసుకొచ్చాం కదా? ఆ సీసాల్ని బల్లమీద పెట్టరాదూ"అని భార్యతో అందామనుకొని ఆనందమూర్తి కూడా నోరు విప్పలేదు.

ఉడికీ ఉడకని చప్పిడి దొండకాయ కూరా, తగినంత పులుపూ, ఉప్పూ, లేక ఉడికీ ఉడకని ముక్కలతో దొండసారం సాంబారుతో, పెరుగుతో భోజనాలు ముగిశాయి. కల్పలత తల్లికి అల్లుడి దైన్యానికి కారణం తెలిసింది.

ఆ సాయంత్రం ఆదినారాయణ మామగారైన ఆనందమూర్తిని ఏదో కొత్తగా తీర్చిదిద్దిన పార్కుని చూపిస్తానని లేవదీసుకుపోయాడు. కిలోమీటరు దూరం నడిచిన తర్వాత పార్కూ, మరో అరకిలోమీటరు దూరం నడిచిన తర్వాత ఉడిపీ హోటలూ కనిపించాయి. మామ అల్లుణ్ణి అనుసరించాడు. రోస్ట్ మసాలాదోశ, ఉల్లి రవ్వట్టూ లాగించి, ఫిల్టర్ కాఫీ తాగి బయట పడ్డారు.

"ఏమోయ ఆదినారాయణా, నువ్వెందుకు డల్ గా ఉన్నావో కారణం తెలిసింది. రియల్లీ ఐ పీటీ యూ!" అన్నాడు ఆనందమూర్తి ఇంకేమీ అనలేక.

"నేనొక్కణ్ణేకాదు మామయ్యగారూ! మా రెసిడెన్షియల్ కాలనీలో చాలా మందిదిదే అవస్థ. పాకాల పాచకురాలు అనే ఒకావిడ ఇక్కడి మహిళా సంఘం తరపున ఒక వారంరోజులపాటు రోగరహిత జీవనం కోసం, ఆయుర్వృద్ధికోసం ఆరోగ్యాహార పచనం ఎలాచెయ్యాలో క్లాసులు పీకి వెళ్లింది. ఆ రోజునుంచి యిక్కడ ఒకరింటికి మరొకరు కనీసం కాలక్షేపం కోసమైనా వెళ్ళటల్లేదు!" అన్నాడు.

అక్కడ ఇంట్లో, "వెర్రిదానా!(-పీనుగా). నీ ఆరోగ్యాహార పచనం సంగతి నలభీములెరుగుదురుగానీ, చతుర్విధ పురుషార్థాలలోని మూడో పురుషార్థం అటకెక్కే ప్రమాదం ఉంది. నీ భర్తని కని, పోషించి, పెద్దచేసి నీ కందించిన అత్తమామల్ని అగౌరవపరచక, వాళ్ళు తిరిగి రాక ముందే ఈశాన్యం మూల దేవుడికి స్థానం ఏర్పాటు చెయ్యి. నీ నాస్తిక భావాలను వాళ్లమీద రుద్దడమే కాకుండా, నైరుతిమూల దేముడి పీఠం పెట్టి వాళ్ళ నమ్మకాల్ని అపహాస్యం చేస్తున్నావన్న సంగతి గుర్తుంచుకో. మేముండే వారం రోజులూ నువ్వు వంటగది వైపు వస్తే ఊరుకొనేది లేదు!" అని శ్రీదేవమ్మ కూతుర్ని నిర్మొహమాటంగా మందలించింది.

చెప్పాల్సిన మాట చెప్పాల్సిన సమయంలో చెప్పకపోతే ... అన్న సూక్తి జీవితంలోని అనేకానేకమైన కోణాలకి నిస్సందేహంగా వర్తిస్తుంది.

****

# మరో మహాత్మ

స్వేచ్ఛ స్వాతంత్ర్యాల సాధనలో
భారతీయుల్లో సత్తువ నింపిన "భారతరత్నవు"
దేశమాత ప్రియ పుత్రుడవు
దేశభక్తి లో ఉత్తముడవు
అందరి హృదయాలలో కొలువైన
"అంబేద్కర్" నామధేయుడవు
మానవత్వపు పరిమళం నీవు
జ్ఞానార్జనలో అగ్రగణ్యుడవు
ప్రపంచ జ్ఞాన గ్రహీతవు
సకల జాతికి కర్తవ్య ప్రదాతవు
రాజ్యాంగ కార్య సాధకుడవు
భారత చట్టానికి నిర్మాణ కర్తవు
వెతల బ్రతుకులలో వెలుగులు నింపావు
అవమానాలు దిగమింగావు
అవహేళనలెన్నో భరించినావు
ఉన్నత విద్యలెన్నో అభ్యసించావు
భరతఖండం లో నీవాక్కు ఆచరణీయం
నీ కీర్తి హిమగిరి శిఖరం
న్యాయ శాస్త్రాన్ని కోరి పఠించావు
జాతి సమన్వయం కోసం పరితపించావు
వాడ వాడలా నేటి రంగులమయమే
నీవు వెలిగించిన విజ్ఞాన జ్యోతుల తేజోమయం
కుల కళంకాలను రూపుమాపావు
అంతరాల తుప్పు వదలగొట్టావు
ఈ భారతావని లో పుట్టిన మరో మహాత్ముడవు

........ 0 .......

గుండాల మహాలక్ష్మి

# పుష్కర స్నానం కరిష్యే

## దివి నుండి భువికి దిగివచ్చిన గంగామాత



**కొత్త రామానందం**



నర్మదా నదిలో తపస్సు, గంగా నదిలో స్నానం, కురుక్షేత్ర ప్రాంతంలో దానం, కాశీలో మరణం వల్ల ఎలాంటి పుణ్యాం కలుగుతుందో, పుష్కర నదిలో స్నానం కూడా అంతే ఫలితాన్నిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. పుష్కర సమయంలో స్నానం, దానం, పిండ ప్రదానాలు చెయ్యడానికి విధి విధానాలు ఉన్నాయి. రండి ఆ తీరానికి యాత్రలు కడదాం. ఆతీర్థంలో మునక వేద్దాం. ఆ సుజలాన్ని సంప్రొక్షించుకుందాం. ఆ ఒడ్డున దానధర్మాలు చేద్దాం. గంగా నది పుష్కరాలు తేదీ 22 ఏప్రియల్ 2023 నుండి 3 మే 2023 వరకు జరుగుతున్నాయి. నదులలో గంగ తనదేనని భగవద్గీతలోని విభూతి యోగంలో చెప్పాడు. ప్రపంచంలో ఏ నదికి లేని దివ్య గుణాలు గంగానదికి ఉన్నాయి. మకర వాహనంపై ఆసీనురాలైన గంగామాతను పూజిస్తే చాలు. సర్వ పాపాలు తొలగిపోతాయి. స్పర్శ మాత్రంతోనే భక్తి నొసగతున్న పవిత్ర నది. 'గంగ' అంటే నిరంతరం గమనశీలతో కూడినదని అర్థం.

''గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతీ
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధం కురు'.

ఎక్కడ ఏ నీళ్ళలో స్నానం చేస్తున్నప్పటికీ పై శ్లోకం పేర్కొన్న ఏడు నదులను స్మరించుకోవాలని పెద్దలు వాక్కు. ఆ నదుల వరసలో ప్రథమ తాంబూలం గంగానదికే. గంగ పేరును తలుచుకుంటే ప్రతి భారతీయుని హృదయం భక్తితో పులకరిస్తుంది. దివి నుంచి భువికి



దిగివచ్చిన పావన గంగ పుట్టుక వెనక ఆసక్తికరమైన కథ ఉన్నది.

**భగీరథ ప్రయత్నం:** భూలోకంలో నగరుడు అనే మహారాజుకు కేశిని, సుమతి అని ఇద్దరు భార్యలు. కేశిని వల్ల అసమంజసుడు అనే కుమారుడు, సుమతి వల్ల అరవైవేల మంది పుత్రులు కలిగారు. పేరుకు తగ్గట్లుగా అసమంజసుడు క్రూరునిగా మారి దుష్ట కృత్యాలను చేస్తుండేవాడు. ప్రజలు తమ కష్టాలను విన్నవించుకోగా సగరుడు తన కుమారుడుని రాజ్య బహిష్కరణ చేశాడు. అనంతరం సగరుడు అశ్వమేధ యోగము చేయ నిశ్చయించి, అశ్వాన్ని విడిచి దాని వెంట తన అరవై వేల కుమారులను పంపాడు.

ఆ గుర్రాన్ని చూచిన ఇంద్రుడు వాయువును పిలిచి విషయాన్ని చెప్పగా వాయువు ఆ అశ్వాన్ని బంధించి రసాతల లోకములోని కపిల మహాముని ఆశ్రమంలో కట్టేశాడు. సగర పుత్రులకు యజ్ఞాశ్వం కానరాక తమ రాజ్యానికి తిరిగి వచ్చి తండ్రికి జరిగిన విషయాన్ని చెప్పారు.అశ్వమేలేనప్పుడు ఇక అశ్వమేధ యాగానికి అర్థమేముందని అని సగరుడు కుమిలిపోతాడు. మరల రాజ్య ప్రవేశం లేదని కుమారులకు చెప్పాడు. వారు ఈ పర్యాయం సముద్రంలోకి వెళ్లి రసాతలానికి చేరుకుని అక్కడి కపిల మహర్షి ఆశ్రమంలో ఉన్న అశ్వాన్ని చూచారు. కపిలుడే అశ్వాన్ని దొంగలించాడని భావించిన సగర పుత్రులు కపిలుని దూషిస్తూ అనుచితంగా వ్యవహరించగా ముని కోపంతో కనులు దెరవగా ఆ జ్వాలలో అందరూ భస్మమైపోతారు.

ఈలోపు అసమంజసునికి అనుమంతుడు అనే కుమారుడు కలుగగా సగరుడు అతడికే రాజ్యాన్ని అప్పగించాడు. అతడు తన పినతండ్రుల జాడ కోసం ప్రయత్నిస్తాడు. అలా రసాతలానికి చేరుకున్న అతనికి తన పినతండ్రుల భస్మరాశులు కానవస్తాయి. గరుత్మంతుడు ద్వారా తన పినతండ్రులకు ఉత్తమ గతులు కలగాలంటే గంగా పునీతం చేయడం తప్ప మరో మార్గం లేదని తెలుసుకుంటాడు. ఆ ప్రయత్నంలో కొన్ని వందల సంవత్సరాలు గడిచిన పిమ్మట వారి వంశీకుడు భగీరథుడు ప్రయత్నం ప్రారంభమైంది. తన పూర్వీకులకు సద్గతి కలగాలని వాంఛించి గంగా మాత అనుగ్రహానికై భగీరథుడు తపస్సు చేస్తాడు. అతని తపస్సుకు ప్రసన్నురాలై దివి నుంచి భువికి వచ్చుటకు అంగీకరించింది. అయితే తాను క్రిందికి



వస్తున్నప్పుడు, తనను భరించగల శక్తి శివునికే ఉంది కావున ఆయన భరిస్తానంటే తను భూమిపై రావడానికి సమ్మతమేనని గంగ చెబుతుంది. భగీరథుడు తీవ్రమైన తపస్సు చేసి శివుని కూడా ఒప్పిస్తాడు.

గంగను తన తపోబలంతో భగీరథుడు మెప్పించి భువికి తెచ్చిన స్థలమే గంగోత్రి. ఇక్కడ దేవాలయంలోనే గంగా దేవిని ప్రతిష్టించినట్లు పురాణ కథనం. గంగామాత ఇక్కడ మొసలి వాహనంపై కూర్చుని చతుర్భుజాలతో దర్శనమిస్తుంది. ఆలయ ప్రాంగణంలోనే భగీరథ శిలను చూడవచ్చు. భగీరథుడు ఆ శిలపై కూర్చుని తపస్సు చేసుకునేవాడని కథనం. ఈ ఆలయం సుమారు ఆరు నెలల పాటు మూసి ఉంచుతారు. గంగోత్రి హిమాలయ శ్రేణులలో 13,500 అడుగులు ఎత్తున ఉంది. గంగోత్రిలో జన్మించిన గంగకు భాగీరది అని పేరు. హిమాలయాలలో జనించి సాగరుని కలిసేంత వరకు గంగానది 2525 కి.మీ దూరం తన దివ్యయాత్రను సాగిస్తుంది.

మానస సరోవరంలోని గంగను సగరపుత్రుల శాప విమోచన కొరకు గంగమ్మను జాహ్నవి మహర్షి ఆశ్రమం మీదుగా రెండుపాయలుగా మారునట్లు చేసి ఒక పాయను పాతాళంలోని కపిల ముని ఆశ్రమంలో సగరపుత్రుల భస్మంపై ప్రవహింప చేశాడు. ఈ కారణంగా ఆమెకు భాగీరథి అని పేరు వచ్చింది. మిగిలిన రెండవపాయను తూర్పు దక్షిణాలుగా ప్రవహించి మూడుసార్లు వంకరగా ప్రవహించడం చేత 'త్రిపదగామిని'గా ప్రసిద్ధి చెందింది.

గంగాతీర క్షేత్రాలు: స్వర్గం నుంచి గంగమ్మ తల్లి శివుని తలపై జాలువారి, హిమాలయ పర్వతాల నుంచి ఉధృత్తంగా ప్రవహిస్తూ గంగా జలాలను మైదానాల్లోకి విడుదల చేస్తూన్నది. హరిద్వార్, అలహాబాద్, బెనారస్ వంటి పుణ్యస్థలాల్లో, పవిత్ర జలాల ప్రవాహానికి గంగా నది శ్రీకారం చుట్టినట్లు భావిస్తారు. జీవితంలోని

ఆటుపోట్లను ఎదుర్కొనేందుకు ఈ పవిత్ర నది ఆసరాగా నిలుస్తుందన్నది పలువురి నమ్మకం. గంగలో ఒక్క క్షణం మునగగానే శాంతి, ఉప సమనాలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం.

కాశీ అంటే కాంతి, వెలుగు, తేజస్సు, ప్రకాశం అనే అర్థాలున్నాయి. ఇచ్చటి గంగా నదిలో 'వరుణ' 'అసి' అనే నదులు సంగమిస్తున్నాయి. కాశీ క్షేత్రమందు అనేక స్నాన ఘట్టాలు ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి ఆసిసంగంఘాట్, ఆదికేశవఘాట్, పంచగంగా, మణికర్ణికా, దశ్వాశ్వమేధ ఘాట్‌లు ప్రధానమైనవి. విశ్వనాథుడు ఇక్కడ జ్యోతిర్లింగ దర్శనమిస్తున్నాడు. అన్నపూర్ణ, విశాలాక్షి ఆలయాలు దర్శించవచ్చును.

నిరంతరం నదీ జలాలు ఉధృతుంగా ప్రవహించడం వల్ల కాలుష్యాలు గంగలో ఉండవంటారు. గంగాజలాలను ఎంతకాలం కావల్సివస్తే అంతకాలం ఇళ్ళల్లో నిల్వ ఉంచుకోవచ్చును. వాటి అడుక్కి ఏ రకమైన మలిన పదార్థాలు పేరుకోవు. అది నిజం కూడా. ఈ పవిత్ర జలం దానికదే మలిన గుణాలను పోగుట్టుకుని పరిశుద్ధమయ్యే అసాధారణ లక్షణం కలిగి ఉందని పరిశోధనలు రుజువు చేస్తున్నాయి. ముఖ్యంగా కలరా క్రిములు, ఇతర బ్యాక్టీరియాలు నశింప చేయగల జీవాణువులు ఈ నీటిలో ఉన్నాయని పరిశోధనలో తేలింది.

పవిత్ర గంగాజలంతో నాలుక తడిస్తే చాలన్నది హిందువుల విశ్వాసం. మరణశయ్యపై ఉన్న వ్యక్తి గొంతులో కొద్ది చుక్కలు నీరు పోసినా, ఆ నీరు నాలుక మీద పడగానే అతని పాపాలు అన్నియు తొలగిపోయి స్వర్గానికి చేరుకుంటాడని నమ్ముతారు. కాశీ యాత్రకు వచ్చిన భక్తులు తమ వెంట ప్లాస్టిక్ డబ్బాలలో గంగా జలాన్ని తీసుకుని వెడతారు. చిన్ని చిన్ని రాగి పాత్రలలో గంగాజలాన్ని ఉంచి వీటికి సీలు వేయించి తమ బంధు వర్గానికి పంచి పెడతారు. ఇది కాక గంగా జలాన్ని మందిరం వద్ద ఉంచి, ఒక శుభముహూర్తాన గంగ పూజను భక్తిశ్రద్ధలతో తమ తమ గృహమునందు శ్రేయోభిలాషుల సమక్షంలో నిర్వహించి గంగా తీర్థమును అందరిపై జల్లి పునీతులను చేస్తారు. అతిథులందరికి విందు ఏర్పాటు చేసి అందరి అభినందనలు పొందడం ఒక ఆచారం. పండుగ దినములలో, పర్వదినములలో తాము స్నానమాచరించే నీళ్ళ బకెట్‌లో కొన్ని చుక్కలు గంగా తీర్థాన్ని కలిపి స్నానమాచరించడం ఒక అలవాయింది. ఇది కాక గంగను ఇంటిలోని నలుదిక్కులా జల్లుకుంటే ఎటువంటి మైలు ఉన్నా తొలగిపోతుందని భావిస్తారు.

మరణించిన వారి అస్థికలను గంగానదిలో నిమజ్జనం చేస్తుండటం ఒక అలవాటు. గంగలో పడిన అస్తికలు శిలా రూపాన్ని పొంది ఎన్ని సంవత్సరాలుంటాయో, అన్ని సంవత్సరాలు పాటు వారి పితృదేవతలు స్వర్గ సుఖాన్ని అనుభవిస్తారు. సాధారణంగా గంగలో పడిన అస్తికలు ఆరు నెలలలో శిలా రూపాన్ని పొందుతాయని శాస్త్ర వచనం. కాశీనగరంలో చాలామంది వృద్ధులు నివాసముండి, అక్కడే తమ తనువును చాలిస్తారు. మరణశయ్యపై ఉన్న వ్యక్తి చెవిలో శివుడు స్వయంగా రామనామం ఉచ్చరిస్తాడట. విశ్వనాథ ఆలయమునకు దగ్గరనే ఉన్న మణికర్ణికఘాట్‌లో మృతుల దహన సంస్కారములు ప్రతిరోజు వందల సంఖ్యలో జరుగుతూ ఉంటాయి. ఇది ఒక విశేషం.

గంగా నది కాలుష్య నివారణకు ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నది. రోజుకు రెండుసార్లు స్నాన ఘట్టాలలో పేరుకొన్న చెత్తను యంత్రాల ద్వారా తీసివేసి శుభ్రపరుస్తారు. బ్రహ్మీ ముహూర్తంలో గంగా స్నానమునకు యాత్రకులు రావడం ప్రారంభిస్తారు. అన్ని ఘాట్‌లలో విద్యుత్ దీపాలు వెలుగుతూ ఉంటాయి. స్నాన విధులు పూర్తిచేసుకుని విశ్వనాథ జ్యోతిర్లింగ దర్శనానికి వెడతారు. ప్రతి భక్తుడు స్వయంగా అభిషేకం చేసుకునే వెసులుబాటు ఆలయ అధికారులు కల్గించారు. నిర్ణీత వేళలలో లింగాన్ని తాకవచ్చు. పిమ్మట ఆలయమునకు ఎదురుగా ఉన్న అన్నపూర్ణదేవిని

కొంచెం దూరంలో ఉన్న విశాలాక్షి అమ్మవారిని దర్శించి తమ కోర్కెలు విన్నవించుకుంటారు. అమ్మవార్ల సమక్షంలో మహిళలు కుంకుమ పూజలు చేయడం ఒక ఆచారంగా వస్తున్నది.

కాశీ క్షేత్రంలోని దశాశ్వమేధఘాట్‌లో ప్రతిరోజు గంగాహారతిని శాస్త్రోక్తంగా సాయంత్రం 6:30 ని॥లకు నిర్వహిస్తారు. ఈ వేడుకను తిలకించుటకు వేలాది యాత్రికులు వస్తారు. ఈ కార్యక్రమం కన్నుల పండుగగా భక్తి ప్రవృత్తులతో తిలకిస్తారు. అమ్మ గంగమ్మ మన పాపాలను కడిగేసి పునర్జన్మ నుంచి పరిరక్షించే దేవత. పవిత్రమైన గంగానది స్పర్శతో ఎన్నో జీవితాలు పునీతమయ్యాయి. చీకటి అనే అజ్ఞానం తొలగిపోయి జ్ఞాన కాంతులు యాత్రికులలో వెల్లివిరుస్తాయి.

గంగా నది పుష్కరాలు: పుష్కరం అంటే పవిత్ర తీర్థమని అర్థం. పుష్కరాదిపత్యాన్ని సాధించిన తుందిల మహర్షి పుష్కరుడు అయ్యాడు. తుందిలుడి తపస్సుకు శంకరుడు సాక్షాత్కరించి కోరికేమిటని అని అడిగాడు. "నన్ను నీలో లీనం చేసుకో దేవరా" అని వేడుకున్నాడు తుందిలుడు. 'తథాస్తు' అన్నాడు భక్త శంకరుడు. పృథ్వి, అగ్ని, జలం, వాయువు తదితర అష్టవిధ శక్తులకూ మూల కేంద్రం పరమశివుడే. తపస్సంపన్నుడైన తుందిల మహర్షికి సముచిత స్థానం ఇవ్వాలనే తలంపుతో జలాధిపత్యాన్ని ప్రసాదిస్తాడు గంగాధరుడు.



అలా జల ప్రవేశం పొందిన తుందిలుడు మూడున్నర కోట్ల తీర్థాలకు ఆధిపత్యం పొంది పుష్కరుడయ్యాడు. ఆయన ఉండే తీర్థానికి దివ్యమైన శక్తి సంక్రమిస్తుంది. సృష్టి నిర్మాణానికి, మనుగడకు నీరే ఆధారం. అదే ముడిసరుకు, జల సంపదంతా తుంబులుడి ఆధీనంలో ఉండి పోవడంతో బ్రహ్మదేవునికి పెద్ద చిక్కే వచ్చి పడిరది. పరిష్కారం కోసం పరమేశ్వరుడిని ప్రార్థించాడు. పుష్కరుడు తన కమండలంలో ఉండేలా ఆనతి ఇవ్వమని కోరాడు. మరో ఆలోచన లేకుండా అనుమతించాడు శివుడు. శివుడు కొంతకాలానికి జలాధిపత్యం కోసం బృహస్పతి తపస్సుకు పూనుక్కున్నాడు. స్వామీ! పరమశివుని సన్నిధిలో చల్లగా బతుకుతున్న నన్ను నీ చెంతకు పిలిపించుకున్నావే నేనూ సంతోషంగానే వచ్చాను. మళ్ళీ బృహస్పతాచార్యుల పెత్తనం ఏమిటి చెప్పండి! ఇదేమైనా న్యాయంగా ఉందా? అంటూ గోడు వెళ్ళబోసుకున్నాడు. మీరు ఎక్కడుంటే నేనూ అక్కడే కదిలే ప్రసక్తే లేదు అని మంకు పట్టుపట్టాడు.

మహా జ్ఞాని అయిన బ్రహ్మ మధ్య మార్గాన్ని సూచించాడు బృహస్పతి మేషాదిరాశుల్లో ప్రవేశించినపుడు మొదటి పన్నెండు రోజులూ పుష్కరుడు ఆయా నదుల్లో ఉండాలనీ, ఆ సమయంలో తనతోపాటు ముక్కోటి దేవుళ్ళు, పితృదేవతలూ, బృహస్పతి ఉన్న రాశిని అధిష్టానమైన నదీ జలంలో ఉంటారని బ్రహ్మ ప్రకటించాడు. బృహస్పతి కోరిక తీరింది. పుష్కరుని జన్మ చరితార్థమైంది. అలా ఆ భూలోకంలో పుష్కర సంప్రదాయం ప్రారంభమైంది. నవగ్రహాల్లో ఒకటైన గురువు ఏడాదికో రాశి చొప్పున తిరుగుతూ ఉంటుంది. గురువు ఒక్కో రాశిలో ప్రవేశించినప్పుడు ఒక్కో నదికి పుష్కరం. మనకు పన్నెండు పుష్కర నదులు ఉన్నాయి. మేషరాశిలో ప్రవేశిస్తే గంగానది, వృషభమైతే నర్మదా, కర్కాటకం అయితే సరస్వతి పుష్కరత్వాన్ని పొందుతాయి. 2023 సం॥లో గంగా పుష్కరములు ఏప్రిల్ 22వ తారీఖున దేవ గురువు మేషరాశిలో ప్రవేశిస్తున్నాడు. పన్నెండు రోజులపాటు

అంటే మే నెల మూడవ తారీకు వరకు పుష్కరాలు జరుగుతాయి. ఈ పన్నెండు రోజులు గంగాతీరం అనగా హరిద్వార్, అలహాబాద్, కాశీ క్షేత్రాల్లో జనసంద్రం పుష్కర శోభను సంతరించుకుంటుంది.

పుష్కర కాలంలో నదులలో త్రిమూర్తులు, ఇంద్రాది దేవతలు, పితృదేవతలు, ఋషులు నివసిస్తారు. మూడున్నర కోట్ల తీర్థాలు అందులో కలుస్తాయి. అందుకే పుష్కర స్నానం చేస్తారు. వేయి యాగాలతో సమానం పుష్కర స్నానం. స్నానం శారీరక మాలిన్యం నుంచి మాత్రమే కాదు మనోమాలిన్యం నుంచి కూడా ముక్తిని ప్రసాదిస్తుంది. స్నానం కూడా ఔషధమే. శరీరము, మనసు స్నానం వల్ల పరిశుద్ధమవుతాయి. సూర్యోదయానికి పూర్వం చేసే స్నానం సత్ఫలితాలనిస్తుంది. స్నానం వల్ల చురుకుదనం, ఉత్సాహం త్రిగుణీకృతమై కార్యక్రమాలన్నీ వేగవంతంగా పూర్తవుతాయి. స్నానం తరువాత పొడి వస్త్రం ఉపయోగించాలి. తడి గుడ్డలతో దైవకార్యాలు చేయకూడదు. పితృకర్మలు, పిండ ప్రదానాలు చేయవచ్చును. సర్వ స్నానాల్లోకి నదీ స్నానం శ్రేష్టమంటారు. కొండలు, లోయలు దాటుకుని అనేకానేక ఔషధ మొక్కలను స్పర్శించిన ఆ సుజల ప్రవంతి దేవ వైద్యుడు ధన్వంతరి ప్రతినిధి అందులోనూ విష్ణుమూర్తి వారి పాదాల నుంచి ప్రవహించి వచ్చిన గంగమ్మను తాకినా, ఆ నీటిని నెత్తిన సం-



ప్రోక్షించుకొన్నా చాలు పాపాలు పటాపంచలవుతాయి. లక్ష గోవుల్ని దానం చేసినంత ఫలం, వేయి అశ్వమేధ యాగాలు నిర్వహించినంత పుణ్యం లభిస్తుంది. పరమ పవిత్ర గంగా జలాలు మనకు భక్తి, జ్ఞాన వైరాగ్యాన్ని ప్రసాదిస్తున్న అనుభూతిని పొందాలి. ఇంటి వద్ద స్నానం పూర్తి చేసుకున్నాకే పుష్కర స్నానానికి వెళ్ళాలి. నదిలో దిగేముందు

"పిప్పలాద సముత్పన్నే కృత్యే లోక భయంకరీ
ముత్తి కాంతే మయాదత్తం ఆహారార్థం ప్రకల్పయ"


అని చెప్పుకుని గట్టు మీదన్న మట్టిని కొద్ది కొద్దిగా మూడుసార్లు నదిలో వేసి అప్పుడు స్నానం చేయాలి. లేదంటే ఆ స్నాన ఫలం దక్కదని పెద్దలు చెబుతారు. దీని వెనకో కథ ఉంది. పిప్పలాదుడు అనే మహర్షి యజ్ఞ కుండలంలోంచి కృత్య అనేవాడు ఉద్భవించాడు. పుట్టీ పుట్టగానే 'ఆకలి' 'ఆకలి' అంటూ దేవతలను తినబోయాడు. అప్పుడు శంకరుడు దేవతల్ని కాదు కాని నిన్ను తలుచుకోకుండా నదీ సాన్నం చేసేవారి స్నాన ఫలాన్ని తిందువులే అని వరమిచ్చాడు. ఈ శ్లోకం చెప్పుకొనేటప్పుడు మహిళలైతే 'ముత్తి కాంతే' అన్నచోట 'హరిద్రా' అని పలకాలట. మట్టికి బదులు పసుపు కుంకుమలు సమర్పించాలట.

పుష్కరాల సమయంలో పన్నెండు రోజులు తమ శక్తి కొలది పన్నెండు రకాలు దానాలు చేయ్యాలని చెబుతారు. అందులో ముఖ్యంగా రజితదానం, గోదానం, వస్త్రదానం, సాలగ్రామ దానం, ఫలదానం గృహ పరికరాలు, దుప్పట్లు కంబళ్ళు, పుస్తకాలు, నువ్వుల దానం వంటి నిత్యావసరమైన వస్తువులను దానంగా ఇచ్చి పేదవానిని సంతోషపెడితే గంగామాత ఆశీస్సులు దక్కినట్లే అంటారు.

పుష్కర సమయంలో పిండ ప్రదానం తల్లిదండ్రుల వైపు నుండి అటు ఏడుతరాలు ఇటు ఏడుతరాలు వారికి పిండ ప్రధానం చేసిన ఫలితం లభిస్తుందంటారు పండితులు. నదీ తీరాలలో పిండ ప్రదానం చేసినచో అధిక ఫలితం వస్తుందట. పిండ ప్రదానాలు తమ బంధువులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు పేర చేయవచ్చును. వారికి పుణ్యగతులు లభించును. గంగా, గోదావరి నదులకు మాత్రం అంత్య పుష్కరాలు ఉంటాయి, అప్పుడు కూడా భక్తులు గంగలో స్నానాలు ఆచరిస్తే అంతే ఫలితం లభిస్తాయంటారు.

గంగా మాత గురించి ఎంత చెప్పినా తక్కువే

# చైతన్య గళ్ల నుడికట్టు - 13



## ఆధారాలు-అడ్డం

1) ఏ పనికైనా ముందు ఇది కావాలి.
4) గుడి
6) ఇవి కూడా విద్యుత్తు ఉత్పత్తుచేస్తాయి
9) క్రితం నెల అమెరికాను కుదిపేసిన తుఫాను
10)ఒక బలమయిన కరెన్సీ
11) ఒక రంగు, అట్నుంచి
12) ఈరోజు
13) 'గోరంత దీపం' ఇచ్చేది
15) దండుగ వ్యాపారం
18) ఒక కాయగూర, అట్నుంచి
20) అగ్గి మీద ...,అక్షరాలు తడబడ్డాయి
21) ఒక రంగు, అట్నుంచి
23) కప్పుకోటానికి ఉపయోగించేవి
25) సన్మానించు
26) సరాసరి
27) పెళ్ళివారికిచ్చేది
28) ఆడవాళ్ళు వేసుకునేది
29) ..దబ్బకాయ
30) ఆదిశంకరాచార్యుల జన్మస్థలం
31) పొడిచే ఎద్దు
32) చిలిపితనము, అట్నుంచి
35) సైన్యం
36) గుర్రములు,అక్షరాలు తడబడ్డాయి
37) తల్లి పాలా?కాదు .. పాలు
38) జండా,అట్నుంచి
39) నల్ల రంగు
41) అడుగుట
42) సంక్రాంతి వస్తే గ్రామాల్లో జరిగేవి
46) .. వెన్న ముద్ద
48) కోడిగుడ్డుకి ఇది పీకుతారా, అట్నుంచి
50) చేపలకోసం వేసేది, అక్షరాలు తడబడ్డాయి
51) .. సముద్రాలు,అట్నుంచి
53) చెప్పేదానికి, చేసేదానికి ఉండవలసింది
54) బ్రహ్మ
55) మొదటి
56) నవరత్నాలలో ఒకటి
57) ఆఫ్రికా ఖండం లోని ఒక నది
59) దీన్ని కొందరు పీలుస్తారు
61) తాగుట, అక్షరాలు తడబడ్డాయి
63) ఒక సర్పరాజు
66) పేరు, అట్నుంచి
69) సరస్వతి
70) ఖగము
71) చక్కగా ఉంటే ఇలాకూడా అందమే
73) సల్లాపము
74) కళ్ళకు పెట్టుకునేది
75) శూన్యమయిన అట్నుంచి
77) చెలి
78) దేవత
80) చేతికి ధరించే ఆభరణము, అట్నుంచి
81) ఒక ధాన్యము
82) ఒక పప్పుధాన్యము, అట్నుంచి
83) చెక్కబడిన, అట్నుంచి
84) తటాకము, అట్నుంచి
85) అధికము
86) సమీపము
87) దిబ్బ

## ఆధారాలు-నిలువు

2) సూర్యుడు
3) వస్తువులు నిలవచేసేచోటు
4) ఇక్కడ సైనిక్ స్కూలు ఉంది
5) ఒక వాయిద్యం,అట్నుంచి
6) తింటే ఇవే తినాలిట
7) ఇంట గెలిచిన తర్వాత గెలవాల్సిన చోటు
8) జలపుష్పములు,అట్నుంచి
9) ఇది లేకపోతే సౌఖ్యము లేదట
12) ఒక నల్లటి పండు
14) ఉడకేసిన శనగలు
16) నేర్పు
17) ఉదకము, అట్నుంచి
19) మొన కలిగిన కర్ర
22) పెద్ద ఇల్లు
23) ఒక పప్పు ధాన్యం
24) ఒక పాత సామెత,'బతకలేక..
25) శాశ్వతమయినది, అక్షరాలు తడబడ్డాయి
26) గాలిని శబ్దం చేయొద్దని పాడతారా?
27) ధనము
28) కడుపులో ఉన్న శిశువు పడే బాధ
30) దయ
33) కన్న , అట్నుంచి
34) తండ్రి తండ్రి, అట్నుంచి
37) వక్క
40) అధిగమించు,అట్నుంచి
43) గ్రంధి
44) ఒక రాసే సాధనం, అట్నుంచి
45) లోపము
46) తెలివి
47) పాట ముందు వచ్చేది
48) కంట్లో ఉండేది, అక్షరాలు తడబడ్డాయి
49) ప్రాయము
52) దీపావళి పండుగకు కారకురాలు
54) కూత పెట్టే ఆట
55) ముందు
58) కుంటి..
60) చిన్న చప్పుడు, అట్నుంచి
62) ఎదురెదురుగా
64) చాలామంది దీనివల్ల తప్పులు చేస్తారు
65) ఉపయోగించు, అట్నుంచి
67) నగర సంబంధమయినది
68) బాగా మాటలు నేర్చినవాడు

## చైతన్యం గళ్ల నుడికట్టు -12 సమాధానాలు

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| వి | నా | య | క | చ | వి | తి | | నా | మ | ధే | య | ము | | మా | రే | డు | ప | త్రం |
| పం | చు | | రి | | ప | థి | కు | డు | | ను | | కు | లీ | ను | డు | | | వి |
| చి | | | వ | | ణి | | డు | | రే | వు | | ట | పు | | | | వే | ప |
| | శా | ర | ద | | | న | ము | ల | చ | | ట | ము | సం | క | | రే | యి | |
| ర | ఖ | | ను | దు | రు | | లు | ల | క | | చే | | వ | | | | ప | ది |
| జ్జ | | | డు | | గ | | | న | ము | పా | | | త్స | కి | చి | | డ | |
| స | ర | స | | న | వ | రా | త్రు | లు | | ప | చ్చి | కూ | ర | | ల | డ | గ | త |
| ర్ప | కం | ద | | వ | | | | | | నా | | | ము | ద్రి | క | | లు | |
| భ్రాం | | మ | న | వి | | | అ | హ | ర్ని | శ | ము | | | అ | | పు | | క |
| తి | | ల | | ధ | | జ | రి | వా | | నం | | | | | ర్తి | మూ | య | న్యా |
| | | ము | య | భ | ఉ | | | మ | బ్బు | | లె | క్క | | సా | | | | శు |
| | | | శ | క్తి | | | ఊ | హ | | బ | | చె | వు | లు | | ని | | ల్క |
| | మే | ధ | స్సు | | జా | ల | రు | లు | | ధా | | | త | | కా | షా | య | ము |
| టం | ఘ | | | | గి | | | | బ | హు | జ | న | హి | తా | య | | ధా | |
| వా | సం | | పా | పా | ల | భై | ర | వు | డు | | న్యు | | | | | | | |
| | దే | శా | ట | న | ము | | స | | గు | రు | వు | | | ము | | గూ | ని | |
| దే | శం | | | శా | | ని | వా | ళి | | క్మాం | | బా | సి | క | ము | | ఘం | ట |
| వు | | పా | కా | ల | | | ద | | స | గ | రు | డు | | పం | డు | | టు | మీ |
| | గి | రి | | | స | గ | ము | | | ద | | గ | | | త | రు | వు | |

# హితోక్తులు

1. చేయుకుము కాని కార్యము పాయకము మీఱిన్ శుభం బవని భోజనమున్
చేయకుము రిపు గృహంబున గూయకు మొరు మనసు నొచ్చు గూంత కుమారా!

ఓ కుమారా! సాధ్యము కాని పనిని చేయుటకు ప్రయత్నించవద్దు. మంచి దానిని వదల వద్దు. పగవాని ఇంట భుజించవద్దు. ఇతరులకు నొప్పి కలిగినట్టు మాట్లాడవద్దు.

`2. సరసము విరసము కొఱకే పరిపూర్ణ సుఖంబు లధిక బాధల కొఱకే
పెరుగుట విరుగుట కొఱకే ధర తగ్గుట హెచ్చుట కొఱకే తధ్యము సుమతీ॥

మనసుకు ఆనందం కలిగించాలా మాట్లాడడం. చేష్టలు చేయడం ఇవన్నీ దుఃఖం కలగడానికే. పరిపూర్ణ సుఖం కలగడం అంటే ఎక్కువ కష్టాలు అనుభవించడానికే. వృద్ధి చెందడం అంటే క్షీణించడం కోసమే. ఒక వస్తువు ధర తక్కువ కొనడం అంటే పెరగడం కోసమే. ఇది వాస్తవం.

`3. కలుష మానసులకు గాన్పింపగా రాదు అడుసు లోన భానుడడిగినట్లు
తేట నీరు పుణ్య దేహమట్లుండు రా? విశ్వదాభి రామ! వినురవేమ!


బురదలో సూర్యుని ప్రతిబింబం ఏ విధంగా కనబడదో, అలాగే పాపచిత్తాలకు జ్ఞానం కనబడదు. నిర్మలమైన నీటిలో సూర్యుని ప్రతిబింబం ప్రకాశవంతంగా కనిపించినట్లు పుణ్యాత్ములకే జ్ఞానం గోచరిస్తుంది.

# కవి, పుస్తకశిల్పి తాళ్లపల్లి -ఒక ఒదిగిన పుస్తకం




తుమ్మూరి రాంమోహనరావు

ఎదగినకొద్దీ ఒదగమని చెప్పినంత సులభంకాదు ఒదిగి ఉండటం.కాని'విద్యా దదాతి వినయం' అనే మాటకు సార్థకత చేకూర్చినవారు తాళ్లపల్లి మురళీధర గౌడు. తానెంతసాహిత్య పిపాసి యైనా ఎంతో మంది సుప్రసిద్ధ కవి పండితులతో కలిసిమెలిసి వారికితలలో నాలుకలా మెలిగినా కించిత్ గర్వమెరుంగని వినయ భూషణుడు. కొందరినిఅదృష్టం వారి ఆచార్యుల రూపంలో వరిస్తుంది. కవి పండితుల కనుసన్నలలోమెలగింపజేస్తుంది.అటువంటి అరుదైన సౌభాగ్యశాలి తాళ్లపల్లి.అవిభక్త ఆదిలాబాదుజిల్లా సిర్పూరు తాలూకా లోనవెల్లి వాసియైన మురళీధర గౌడు కుటుంబ పరిస్థితులమూలంగా ఉత్తరవాహిని గోదావరీ తీర అగ్రహారం చెన్నూరులో ఉన్నత పాఠశాలలో విద్య నభ్యసించారు. అక్కడ వారికి శ్రీమాన్ వానమామలై ప్రాపుదొరికి ఆయనకత్యంత ప్రియశిష్యుడైనాడు.ఎంతటి గొప్ప




శిష్యుడంటే వరదాచార్యులజీవితాంతం ఆయనకు సన్నిహితంగా మెలగటమేగాక,ఆయన శతజయంతికార్యక్రమందాకా కీలకమైన వ్యక్తిగా నిలిచారు. ఆయన పుస్తకాలకు ప్రాణ ప్రతి-

ష్ఠచేశారు.ఆయన నోటినించి ఈ నాటికీ అయ్యగారనే సంబోధనే వెలువడుతుందంటేఎంత-టి గురుభక్తి పరాయణుడో ఊహించవచ్చు.కళాశాల విద్యకై హైదరాబాదుకు వచ్చిన తాళ్ల-పల్లికి సర్దార్ పటేల్కళాశాల-లో శ్రీ తిరుమల శ్రీనివాసాచా-ర్యుల శిష్యరికం లభించింది. రెండు తరాల తెలంగాణా సాహి-తీమేరునగధీరుల అంతేవాసి-త్వం లభించటమేగాకకళాశాలలో చదువుకునే రోజుల్లో యువభార-తి క్రియాశీల సభ్యునిగా పనిచే-యడంతో నాటికవి పండితులతో అతి సన్నిహితంగా మెదిలే అవకాశం కలిగింది.సాహిత్య మంటే ఎనలేని అభిమానంక-లిగిన గౌడు తన కలానికి పదును పెట్టుకుంటూ చిన్న చిన్న కవిత-లతో సాహిత్యరంగప్రవేశం చేసి-,నాటి పత్రికలకు తమ కవితలు పంపి వాటిని అచ్చులో చూసు-కుంటూఎదిగిన కవి ఈ ఆది-వాసుల జిల్లా ఆదిలాబాదు కవి. అభ్యుదయ భావాలకు ఆకర్షితు-డైతన భావాలను 'వెలుగు రేఖ-లు'అనే తొలి కవితల సంపుటిగా వెలువరించారు.తనలోని కవితా పిపాసను అణచుకోలేక ఇటీవలే గేయ మౌక్తికాలు అనే గేయసంపుటి వెలువరించారు. సహజమైన సేవా స్వభావం కలిగిన తాళ్లపల్లి మురళీధర గౌడుదాశరథి,సినారె.ఇరివెంటి. దివాకర్ల, జి.వి.సుబ్రహ్మణ్యం-మొదలైన మహా మహుల-సాంగత్యంలో వారి ఆదరాన్ని



చూరగొనటమే గాక అనేక సా-హిత్యమెళకువలు నేర్చుకున్నా-రు. యువభారతి కార్యక్రమాల భారాన్ని సుధామ వంటి మిత్రు-లతో కలిసిపంచుకున్నారు.అప్ప-ట్లో యువభారతి ఒక వెలుగు వెలిగిన సంగతి సాహితీ ప్రియు-లకుతెలియని విషయం కాదు. మరో వైపు తొలి గురువు వర-దాచార్యుల అడుగు జాడలలో నడుస్తూ వారిసాధకబాధకాలను పట్టించుకుంటూ వారికి చేయూతగా ఉన్నారు.ఆయనకు కోరుట్లలో జరిగిన గండపెం-డేరబహూకరణ కార్యక్రమంలో ముఖ్యవ్యక్తులలో ఒకరు తాళ్ల-పల్లి.నిస్వార్థ సేవ ఆయననైజం. దీనికి తార్కాణం 'ఢిల్లీ తెలుగు వాణి'.ఉద్యోగరీత్యా ఆయన ప్ర-స్థానంఇంద్రప్రస్థానికి మారిన-ప్పుడు ప్రవృత్తి పరమైన ఆసక్తి అక్కడి తెలుగు వాళ్లను కలు-సుకునేలా చేసింది.'యువభా-రతి'అనుభవం అక్కడకార్యాచ-రణకు పురికొల్పింది.ఢిల్లీ లోని తెలుగువాళ్లందరూ కలిసి ఆంధ్రా అసోసియేషన్గా ఏర్పడి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ని-ర్వహించడమే గాక ఢిల్లీ తెలుగు వాణిపత్రికను కూడా వెలువ-రించేవారు.సాహిత్య రంగంలో పుస్తక రూపకల్పనలోసిద్ధహస్తు-

లైన తాళ్లపల్లి సంపాదకవర్గంలో చేరి అనన్య సామాన్యంగా పత్రికనురూపించటంతో మంచి పేరు లభించింది.అనేక మంది సాహిత్య వేత్తలతోపరిచయాలేర్పడ్డాయి. ఢిల్లీ లోని కేంద్ర సాహిత్య అకాడమీ, నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ఇండియా వంటి సాహిత్యైక సంస్థలతో సత్సంబంధాలను పెంచుకొని అక్కడి తెలుగు వారందరికీ 'తలలో నాలుక'లా మెదిలేవారు.చేపట్టిన పనిని నిర్దుష్టంగానిర్వర్తించడానికి ఆయన పడే శ్రమ అంతా ఇంతా కాదు. ఆయన ఢిల్లీలో ఉన్న కాలంలో-వెలువడిన ఏ నెల ఢిల్లీ తెలుగు వాణి పత్రిక చూసినా ఆయన శ్రమ ఫలితంకనిపిస్తుంది.అక్కడ ఉన్నప్పుడే ఎందరో తెలుగు సాహితీ మూర్తులను పిలపించికార్యక్రమాలు నిర్వహింజేసిన ఘనత తాళ్లపల్లిది. హాస్యబ్రహ్మ శంకరనారాయణకు తొలిఅవధాన అవకాశం తాళ్లపల్లి వారే ఏర్పాటు చేయించారని ఎన్నో సార్లు ఆయనసభాముఖంగా తాళ్లపల్లిని కొనియాడటం నాకు తెలుసు.అలాగే రాళ్లబండి వారిని ఢిల్లీతెలుగు వారికి పరిచయం చేసింది కూడా ఈయనే.అలాగే ఆ పత్రిక ద్వారా అనేక మంది-యువకవులను కూడా ప్రోత్సహించారు.అలాంటి వారిలో నేనూ ఒకణ్ణి.నా'బుడగలు'అనే కవితను అచ్చులో మొదటి సారి చూసుకొన్నది ఆ పత్రికలోనే. ప రో ప కా రా ర్థ మి దం శ రీ రం




అన్నట్టు ఢిల్లీ ఉద్యోగాన్ని స్వచఛందంగా విరమించుకొనిహైదరాబాదు చేరుకున్న మురళీధరగౌడు దృష్టి పుస్తకాలు రాసి ప్రచురించుకోలేనిరచయితల అశక్తత పై పడింది. అంతే ఆనాటి నుంచి నేటిదాకా అచ్చుతప్పులు లేని అందమైన పుస్తక ప్రచురణకుచిరునామా అయ్యారు పుస్తకశిల్పి తాళ్లపల్లి. తోలేటి జగన్మోహన్ రావు లక్ష్మీ కటాక్షంతోమొదలయిన పుస్తక రూపకల్పన ఇటీవల నిర్మలం-(అజ్జరపు వెంకట్రావు)గారి శ్రీకృష్ణచరిత్రతో అయిదువందలు దాటింది.శ్రీమాన్ వానమామలైవరదాచార్యులు,కే.వి.రాఘవాచార్యులు,తిరుమల శ్రీనివాసాచార్య, దేవరాజుమహారాజు,నవీన్, ద్వానా శాస్త్రి, కే.సంపత్ కుమార్,-కుమార్, పొత్తూరు విజయలక్ష్మి,స్వాతి శ్రీపాద,గంటి భానుమతి,వంటి అనేక మంది ప్రసిద్ధ

కవులు రచయిత(త్రు)లతో పాటు చాలామంది వర్ధమాన కవులు రచయితల పుస్తకాలు ప్రచురించి మన్ననలుపొందినవారు తాళ్లపలిలి మురళీధర గౌడు. ఏడెనిమిదావందల పుస్తకాలు ఆయన చేతుల మీదుగా రూపుదిద్దుకున్నాయంటే పుస్తకాన్ని అచ్చుతప్పులు లేకుండా అందంగా రూపొందించడంలో నైపుణ్యం కలవారేతెలుస్తుంది.ఇలాంటి వారినే ఛుపే రుస్తుం అంటారు. తాను కవిగా యాభై సంవత్సరాల క్రితమే కలం పట్టి తన తొలికవితను చెన్నూరు పాఠశాలవార్షిక సంచిక 'సెలయేరు' లో అచ్చులో చూసుకొని మురిసిన గౌడు హైదరాబాదు రాగానే-యువ కవులతో పాటు అనేక కవితలను పత్రికలకు పంపుతూ,కవిసమ్మేళనాలలోపాల్గొంటూ పేర తెచ్చుకుని తొలి కవితా సంపుటి వెలుగు రేఖలు వెలయించారు.మలికవితా సంపుటి ప్రశ్నార్థకాలు.ఇది వి.వి.బి.రామారావుగారిచే **Fresh sgnatures** గా ఆంగ్లంలోకి,ఇతిహాస్ కీఖండహారోం మే అని శాంత సుందరిగారిచే హిందీలోనికి అనువదింపబడింది.కాళోజీవంటి ప్రముఖులను ముఖాముఖి ప్రశ్నలడిగి రూపొందించిన పుస్తకం'జీవనరేఖలు' వీరికి మంచి విమర్శకునిగా

పేరుతెచ్చింది.ప్రచారవిముఖత్వంవల్ల వీరి కృషి కొంతమందికేతెలియడం కించిత్ బాధాకరం. దాశరథి,నారాయణరెడ్డి,ఎన్.గోపి,నందిని సిధారెడ్డివంటి కవులతో లబ్ధప్రతిష్ఠులైన రచయితలు,రచయిత్రులతో,-తెలంగాణా ప్రభుత్వసలహాదారు శ్రీ కే.వి.రమణ,యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, పాలకుర్తి మధుసూదనరావు వంటిప్రముఖులతో అత్యంత సన్నిహితత్వం ఉన్నా ఏ నాడూ మిడిసిపడని అతి నిరాడంబరకవి, విమర్శకుడు, పుస్తక శిల్పి తన పరిమితిలో తానుండే నిగర్వి తాళ్లపల్లి. వానమామలైవరదాచార్యుల పుస్తకాలను తన సూర్య ప్రచురణల ద్వారా వెలికి తెచ్చి గురువు ఋణంతీర్చుకోవడమేగాక ఆయన శతజయంతి కార్యక్రమాలను అత్యంత వైభవంగానిర్వహించడంలో ఎంతో శ్రద్ధ తీసుకున్న ఔన్నత్యం ఆయనది. వానమామలై పోతనచరిత్రముపై సిద్ధాంత గ్రంథము రచించిన కోరుట్ల వాసి అందే వెంకటరాజంగారు సినారేభవననిర్మాణ కార్యక్రమంలో తన అమూల్య సలహా సహకారాలతో ఏ ఆటంకాలులేకుండా చేసిన ప్రజ్ఞాశాలి పరోపకారి మురళీధరుడు.

ఇరవై ఏళ్లుగా నిరంతర పుస్తక ప్రచురణలో నిమగ్నమై ఇటీవలనే ఐదువందలవపుస్తకం కీర్తిశేషులు అజ్జరపు వెంకటరావు(నిర్మలం) గారి శ్రీకృష్ణ చరిత్ర(ఐదుభాగాలు) పూర్తి చేసుకున్న సందర్భంగా పుస్తకాన్ని



అచ్చువేయించిన నిర్మలంగారి కుమార్తెలుబెంగుళూరులో ఆవిష్కరణ సభకు తాళ్లపల్లి దంపతులను పిలిపించి ఘనంగా సత్కరించటం ఆయన కృషికి ఆకాశదీపం పట్టినట్లుగాచెప్పవచ్చు.అది ఒక మధుర సన్నివేశంగా భావిస్తారాయన.

ఐదు దశాబ్దాల క్రితం పాఠశాలలో కలంపట్టి కవితారచనకుపక్రమించిన గౌడు రెండుకవితా సంపుటాలు వెలువరించడమేగాక అనేక వ్యాసాలు,పుస్తకవిమర్శలురాసారు. అడపాదడపా ఇప్పటికీ కవిత్వం రాస్తూనే ఉన్నారు.ఇటీవల జరిగిన ప్రపంచతెలుగు మహాసభల సందర్భంగా కొమురం భీం జిల్లాకవిగా ఆసిఫాబాదులో జరిగిన కవిసమ్మేళనంలో తన కవితా పఠనం చేయడం,మరియు హైదరాబాదులో జరిగినబృహత్కవి సమ్మేళనంలో పాల్గొనడం ఆయన కవిగా కూడా కొనసాగుతున్నారనితెలుపుతున్నది. బంధు మార్గంగా కాగజ్ నగర్ వచ్చినపుడు నాకు సాహిత్య గురువైన కే.నారాయణగౌడుగారి ద్వారా మూడున్నర దశాబ్దాల క్రితం పరిచయమైన తాళ్లపల్లి ఇప్పుడు నాకు అత్యంత సన్నిహిత మిత్రుడు కావడం నాకెంతో ఆనందం.కడచిన దశాబ్దకాలం నుంచీ ఆయన పరిశ్రమలో నేనూ పాలుపంచుకోవడం వల్ల ఆయనపరిశ్రమనుఅతి దగ్గరగా చూచే అవకాశం కలిగింది.నన్ను అనేక మంది కవులు రచయితలకుపరిచయం చెయ్యడమే గాక అభినవ పోతన వానమామలై వరదాచార్యుల శతజయంతికార్యక్రమంలో క్రియాశీల సభ్యునిగా చేరే అవకాశం,అలాగే తెలంగాణా సాంస్కృతిక రథసారథి,కళాకారుల పాలిటి కల్పతరువైన శ్రీయుతులు కే.వి.రమణగారిపరిచయభాగ్యంకలిగించిన సహృదయమిత్రుడు తాళ్లపల్లి. తెలంగాణ ఆవిర్భావ దిన సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాదు జిల్లా కవిగా యాభైవేల తెలంగాణ ప్రభుత్వ పురస్కారంపొందారు. కాగజ్ నగర్ తెలుగు సాహితీ సదస్సు వారి సామల సదాశివ పురస్కారాన్నిఅందుకున్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ద్వారా డా.తిరుమల

# మనం ఎక్కడనుండి వచ్చేం?



వేమూరి వేంకటేశ్వరరావు

అనాది కాలం నుండీ మానవ మేధస్సుని వేధిస్తున్న ప్రశ్నలు కొన్ని ఉన్నాయి.

నేను ఎవరు? ఎక్కడనుండి వచ్చేను? "నేను" అంటే ఏమిటి? భౌతిక శరీరమా? లేక ఈ శరీరానికి చైతన్యాన్ని ఇచ్చే ప్రాణమా? ప్రాణం అంటే ఏమిటి? ఆత్మ అన్నా ప్రాణం అన్నా ఒకటేనా? ఆత్మ (soul) కీ, ప్రాణాని (life) కీ, చేతస్సు (consciousness) కీ సంబంధం ఏమిటి? అసలు ప్రాణికీ జడ పదార్థానికీ మధ్య ఉన్న వ్యత్యాసం ఏమిటి?

"నేను ఎక్కడనుండి వచ్చేను?" అని పిల్ల తల్లిని అడగకపోతేనే వింత. "నువ్వు నా కడుపులోంచి వచ్చేవు" అని తల్లి చెబితే, "మరి నువ్వు ఎక్కడనుండి వచ్చేవు?" అనే ప్రశ్న ఉదయించక మానదు. ఇలా అనంతంగా తిరోగమిస్తూ వచ్చే ప్రశ్నలని "కౌపీనసంరక్షణార్థ న్యాయం" అనొచ్చు. ఈ రకం "అనంత తిరోగమన ప్రశ్న" మరొకటి ఉంది. నేను ఎనిమిదో తరగతిలో ఉన్నప్పుడు కొత్తగా వచ్చిన మా సైన్సు మేష్టారిని ఒక ఆటపట్టిద్దామని కుర్రాళ్లం అంతా కూడబలుక్కుని, "మేష్టారూ! గుడ్డు ముందా? పిల్ల ముందా? చెప్పండి!"అనిఆయననినిలదీసి సవాలు చేసేం. ఆ రోజు ఆయన గంట సేపు భూమి మీద ప్రాణి ఎప్పుడు, ఎలా అవతరించిందో చెప్పి, "ఇప్పుడు మీరు చెప్పండి. గుడ్డు ముందా? పిల్ల ముందా?" అని ఎదురు ప్రశ్న వేసేరు. అడిగేవాడి మనోప్రవృత్తికి అనుకూలంగా, చెప్పేవాడి నేపథ్యానికి అనుబద్ధంగా, ఈ ప్రశ్నలకి రకరకాల సమాధానాలు చెప్పొచ్చు. తాత్త్వికులు మన వేదవేదాంగాలలో ఇటువంటి ప్రశ్నలని క్షుణ్ణంగా పరిశీలించి చర్చించేరు. "కస్త్వం కోహం కుత ఆయాతః" అని ఎప్పుడో అడిగేరు శంకరాచార్యులవారు ద్వాదశ మంజరీక స్తోత్రంలో. అంటే, "నేను ఎవరు? ఎక్కడనుండి వచ్చేను?" అని కదా అర్థం? "నేను ఎక్కడనుండి వచ్చేను?" అనే ప్రశ్నకి సమాధానంగా "యచ్చాపి సర్వభూతానాం బీజం" అంటూ "ఈ ప్రపంచం అంతా నా నుండే ఉద్భవించింది సుమా" అని నారాయణుడు నరుడికి గీతలో బోధ చేస్తాడు. "మరి నువ్వు ఎక్కడనుండి వచ్చేవయ్యా?" అని అర్జునుడు అమాయకంగా అడిగితే, "సర్గణామాదిరంతశ్చ మధ్యంచైవహమర్జున" అన్నాడు గోవిందుడు. "ఈ సృష్టికి నేనే మొదలు, నేనే మధ్యలో ఉన్నాను, నేనే అంతం!" అని కదా అర్థం? "నేను ఎవరు?" అనే ప్రశ్నే తీసుకుందాం. నేను అంటే ఈ శరీరమా? లేక శరీరంలో ఉండే ఆత్మా? "క్షేత్రక్షేత్రజ్ఞయోర్ జ్ఞానం" (13.3) అంటుంది భగవద్గీత. అంటే క్షేత్ర (శరీరం) క్షేత్రజ్ఞుల (ఆత్మ) గురించిన జ్ఞానమేదియో అదే నిజమయిన జ్ఞానం అని అర్థం. అంటే, "క్షేత్రానికీ క్షేత్రజ్ఞుడుకి మధ్య తేడా తెలియాలంటే జ్ఞానం కావాలి" అంటూ జడ పదార్థానికీ దానిని చైతన్య పరచే ప్రాణానికీ మధ్య గల సంబంధం ఏమిటో క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగంలో నారాయణుడు నరుడికి బోధ చేస్తాడు.

అసలు ప్రాణం అంటే ఏమిటి? జడ పదార్థానికీ ప్రాణికీ మధ్య ఉన్న వ్యత్యాసం ఏమిటి? గుళిక సిద్ధాంత (quantum theory) సౌధం నిర్మించిన వారిలో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న ష్రోడింగర్ (Erwin Schrodinger, 12 August 1887 – 4 January 1961) అనే భౌతిక శాస్త్రవేత్త, సా. శ. 1943 లో, డబ్లిన్ నగరంలో, ఇదే విషయం మీద మాట్లాడుతూ, "ఒక చోట, ఒక సమయంలో, ఒక జీవి శరీరంలో

జరిగే జీవన ప్రక్రియలని మనకి తెలిసిన భౌతిక, రసాయన శాస్త్రాల ద్వారా ఎలా సమన్వయ పరచగలం?" అనే అంశం మీద ఆయన దృష్టిని కేంద్రీకరించేరు. ఈ ప్రసంగాల సారాంశమే తరువాత "ప్రాణి అంటే ఏమిటి?" (What is Life?) అన్న పేరుతో పుస్తకం వెలిసింది. ఈ పుస్తకం ఆరవ అధ్యాయంలో ష్రోడింగర్ అంటారు: "ప్రాణం ఉన్న పదార్థం, ప్రస్తుతం మన అవగాహనలో ఉన్న భౌతిక సూత్రాలని అతిక్రమించకుండా ఉంటూ, ప్రస్తుతం మన అవగాహనలో లేని ఇతర భౌతిక సూత్రాలకి కూడ ఒదిగి ఉండవలసి రావచ్చు. అప్పుడు ఆ కొత్త సూత్రాలు పాత వాటితో కలసి సరికొత్త భౌతిక శాస్త్రానికి పునాదులు కావచ్చు." ఈ వాక్యాన్ని బట్టి ప్రాణి గురించి అప్పట్లో మనకి తెలిసినది అసమగ్రం, అసంపూర్ణం అని అర్థం అవుతోంది. (ష్రోడింగర్ పైన ఉటంకించిన అభిప్రాయాలు 1943 లో. ఒక దశాబ్దం తరువాత అరైకామ్లపు జంట పెన నమూనాని (DNA's double helix model) వాట్సన్, క్రిక్ లు (Watson and Crick) 1953 లో ప్రచురించేరు).

పైన నుడివిన పుస్తకం ఏడవ అధ్యాయంలో ష్రోడింగర్ చేతస్సు (consciousness) గురించి ప్రస్తావిస్తూ ఉపనిషత్సారంలోని ఆత్మని "కాన్షస్‌నెస్" అనిన్నీ, పరమాత్మని "యూనిటరీ కాన్షస్‌నెస్" (unitary consciousness) అనిన్నీ అనడానికి మొగ్గు చూపుతారు. ఇక్కడ ప్రస్తావనలో ఉన్నవన్నీ భాషాతీత భావాలు. ఈ భావాలని వ్యక్త పరచడానికి ఏ భాషలోనూ సరి అయిన మాటలు దొరకవు. అందుచేత ఒక భాషలో ఒకరు వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని మరొక భాషలో చెప్పడానికి ప్రయత్నం చేసినప్పుడు సమానార్థకాలైన మాటలు దొరకవు. ఇక్కడ వాడిన "కాన్షస్‌నెస్" అన్న ఇంగ్లీషు మాట అటువంటిదే; మత్తుమందు వాడినప్పుడు శరీరం మీద పోయే "స్పృహ" వంటి సంకుచిత భావంతో ఈ మాటని వాడడం లేదు. టూకీగా "నేను" అనే భావం, ఆ నేను యొక్క ఆవేశాలు, ఆలోచనలు, అనుభూతులు, వగైరాలన్నీ ఈ మాట అర్థంలో ఇముడుతాయి. దీనిని ఆత్మ (soul) అనాలా, చేతస్సు (consciousness) అనాలా అన్న విషయం చదువరుల విచక్షణకి వదలి పెడుతున్నాను.

ఆధునిక విజ్ఞానశాస్త్రం అధ్యయనం చెయ్యడానికి మూల స్తంభాలు గణిత, తర్క శాస్త్రాలది. ఆ గణిత-తర్కాల దన్నుతో భౌతిక శాస్త్రాన్ని అవుపోశన పట్టవచ్చు. ఈ భౌతికశాస్త్రం వేసిన పునాదుల మీద రసాయనశాస్త్రం అనే మేడని కట్టడం తేలిక. రసాయనశాస్త్రంలో పట్టు ఉంటే కాని జీవరసాయనశాస్త్రం అర్థం కాదు. కనుక "జీవానికి మొదలెక్కడ?" అనే విషయాన్ని ఎన్నో కోణాల నుండి తర్కించి చూడవచ్చు. ఈ పరిశోధనలన్నిటికి మూల స్తంభం "జడ పదార్థం నుండే ప్రాణి సాక్షాత్కరించింది" అనే గాఢ నమ్మకం. జడ పదార్థంలో ఉన్న అణు సమూహాలు యాధృచ్ఛిక ప్రక్రియల ద్వారా, చీకుగా సంయోగ వియోగాలు చెందుతూ ఉంటే, అకస్మాత్తుగా, ఎవ్వరి ప్రమేయం, ప్రోత్సాహం లేకుండా, కేవలం ప్రకృతి ధర్మానుసారంగా, తాపగతిశాస్త్రపు (thermodynamics) సూత్రాలకి తల ఒగ్గుతూ, ప్రాణి పుట్టుకొచ్చిందని వీరందరి నమ్మకమూను. ఇక్కడ అంతర్వాహినిగా ప్రవహిస్తూన్న అంశం ఏమిటంటే సృష్టి క్రియకి వెనక దైవాంశ సంభూతమైన అదృశ్య హస్తం ఏదీ ఉండవలసిన అవసరం లేదనే నమ్మకమే! అనాది కాలంలో, ప్రాణి ఈ భూమి మీద ఉద్భవించడానికి ముందు కాలంలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సముద్రంలో రకరకాల బణువులు (molecules) కొట్టుమిట్టాడుతూ ఉన్న కాలంలో, అకస్మాత్తుగా, స్వయంపునరోత్పాదక శక్తి (#సెల్ఫ్-రెప్రొదుచింగ్ చపబిలిత్య#) ఉన్న బణువులు పుట్టుకొచ్చాయనిన్నీ, అవే ప్రాణానికి, ఆ ప్రాణం పునరోత్పత్తికీ మూల స్తంభాలయేయనీ వీరి ప్రతిపాదన. భగవానుడనే శక్తి ఉండుంటే ఆ శక్తి మానవుడిని పుట్టించే ముందు "కుతూహలం" అనే దానిని సృష్టించి ఆ కుతూహలాన్ని మానవుడికి వరంగా ఇచ్చి ఉంటుంది. మనిషిని మాను నుండి వేరు చేసేది ఈ కుతూహ-



లమే. తెలుసుకోవాలనే ఆకాంక్ష ప్రాణం లేని రాయికి లేదు, ప్రాణం ఉన్న చెట్టుకి లేదు. తన పరిసరాల గురించి తెలుసుకోవాలనే వాంఛ గాని, ఆ పరిసరాలని తన అదుపులో పెట్టుకోగలిగే స్థోమత గాని చెట్టుకి లేదే. కాలం, కర్మం కలసి వచ్చి వేళ్లు నీటి వాత పడినా, చెట్టు మీద వాన జల్లు పడినా చెట్టు బతుకుతుంది. మేక వచ్చి మేసేస్తే మరణిస్తుంది. పారిపోలేదు కదా చెట్టు! ఆచలమైన ప్రాణి మీద చలించే ప్రాణిదే పై చెయ్యి. చలనం, చైతన్యం, చురుకుదనం – ఇవి విజయానికి పునాది రాళ్లు. గద్దకి చాల చురుకైన దృష్టి ఉంది. ఈ చురుకుతనాన్ని ఉపయోగించే ఎత్తుగా ఆకాశవీధులలో ఎగురుతూన్న గద్ద ఎక్కడో మారు మూలని నేలపై పాకురుతున్న ఎలక మీదకి ఏకలవ్యుడి బాణంలా దూసుకుని వస్తుంది. కుక్కకి వాసనని గ్రహించే శక్తి విశిష్టంగా ఉంది. తరచి చూస్తే ప్రతి జీవిలోను ఏదో ఒక ప్రత్యేకమైన ప్రతిభ కనబడుతూనే ఉంటుంది. మరి మానవుడి మాట? మానవుడికి విశిష్టమైన మేధస్సు ఉంది. ఆ మేధస్సుతో ఆలోచనా శక్తి వచ్చింది. దానితో చేతస్సు వచ్చింది. అందుకనే "నేనెవరిని? ఎక్కడనుండి వచ్చేను?" అన్న ప్రశ్నలని లేవదీయగలిగేడు. ఈ పుస్తకంలో భూమి మీద జడ పదార్థం నుండి జీవి ఎలా పుట్టుకొచ్చిందో వివరించే సిద్ధాంతాన్ని అనుపూర్విక క్రమంలో పరిశీలిద్దాం. ఈ పరిశీలనలో పైన అడిగిన ప్రశ్నలన్నిటికి సమాధానాలు దొరికినా, దొరకకపోయినా ప్రస్తుతం శాస్త్రం ఎక్కడ ఉందో అర్థం చేసుకోవడం గమ్యంగా పెట్టుకుందాం.

# సుధా మూర్తి

సుధా మూర్తి సుధా కులకర్ణి కర్ణాటక రాష్ట్రం- లో గల 'శిగ్గామ్ ' అనే ప్రదేశంలో డా.హెచ్ ఆర్ కులకర్ణి, శ్రీమతి విమల కులకర్ణి దంపతుల ర్ణి సంతానంగా 19 ఆగస్టు 1950 వ తేదీన జన్మించారు. బాల్యం నుంచి ఎంతో తెలివిని ప్రదర్శించే సుధ, తన చిన్నతనాన్ని తల్లిదండ్రుల వద్ద, మాతామహుల వద్ద గడిపారు. ఎంతో ప్రతిభ గల సుధ ప్రతిష్టాత్మకమైన BVB కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో పట్టభద్రులయ్యారు. ఈ కాలేజ్ ప్రస్తుతం KLE టెక్నలాజికల్ యూనివర్సిటీ గా పిలవబడుతోంది. ఇంజనీరింగ్ లో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణు రాలైన సుధ, కాలేజ్ టాపర్ గా నిలిచి, అప్పటి కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ గారి చేతుల మీదుగా బంగారు పతాకం అందుకున్నారు. అనంతరం భారతదేశంలోనే అత్యంత ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ లో కంప్యూటర్ సైన్సెస్ ప్రధానాంశంగా మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ (ME) చేయడమే కాకుండా, ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు, ఉతమ విద్యార్థిగా , కాలేజ్ ప్రథమురాలు , బంగారు



పతకం సాధించారు. భారతదేశంలో అతి పెద్ద ఆటోమొబైల్ నిర్మాణ సంస్థ గా పేరుగాంచిన టాటా ఇంజినీరింగ్ అండ్ లోకోమోటివ్ కంపెనీ (టెల్కో), పూణే లో డెవలప్మెంట్ ఇంజినీర్ గా చేరారు. పురుషాధిక్యత ఉన్న టెల్కోలో కంపెనీ చైర్మన్ కు పోస్ట్ కార్డు ద్వారా తన అభిప్రాయాన్ని తెలిపినందుకు యాజమాన్యం పురుష వివక్ష చూపుతున్నందుకు నిరసనకు బదులుగా, ఆమె తెలివితేటలను, ధైర్యాన్ని గుర్తించి ఆమెను సంస్థ లో చేర్చుకోవడం జరిగింది. చైర్మన్ ఆమెకు ప్రత్యేక ఇంటర్వ్యూ కి అవకాశమిచ్చి తక్షణమే ఆమెను విధులకు హాజరు కమ్మని తెలిపారు, టెల్కోలో డెవలప్మెంట్ ఇంజినీర్ గా సుధ, పూణే, ముంబై , జంషెడ్పూర్ లలో పని చేశారు. అనంతరం పుణేలో గల వాల్ చంద్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ లో సీనియర్ సి స్ట్రీ - స్టమ్స్ అనలిస్ట్ గా పనిచేశారు. పుణేలో టెల్కోలో

పనిచేస్తు- న్న సమయంలోనే శ్రీ నారాయణమూర్తి కలుసు- కోవడం, తి వివాహం చేసుకో- వడం జరిగింది. వారికి ఇద్దరు సంతానం కలిగారు- అక్షత, రోహన్. పుణేలో 1974 నుంచి 81 19 సామాజిక విలువల మాసప- త్రిక మార్చి 2019 పనిచేసిన సుధ, తరవాత ఇన్ఫోసిస్ ప్రారంభిస్తున్న సమయంలో తాను దాచుకున్న డబ్బు నుంచి ఇన్ఫోసిస్ కంపెనీ ప్రారంభ పెట్టుబడిగా పదివేల రూపాయలను ఇన్ఫోసిస్ కు అం- దజేశారు. 1996 లో ఆమె ఇన్ఫో- సిస్ ఫౌండేషన్ ను ప్రారంభించా- రు. ఇప్పటికీ ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ట్రస్టీగా కొనసాగుతున్నారు. ఆమెకెంతో ఇష్టమైన అభిరుచి బోధన. తన విజ్ఞానాన్ని తన బోధనల ద్వారా నలుగురికీ పం- చడమంటే ఆమెకు ప్రాణప్రదం. ఎప్పుడూ తన విజ్ఞానాన్ని పెంపు చేసుకోవడానికి చదువుతూ ఉంటారు. బెంగళూరు యూని- వర్సిటీ కి సంబంధించిన పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్ లో ఇప్ప- టికీ ఆమె విజిటింగ్ ప్రొఫెసర్ గా తన సేవలందిస్తూ, విద్యార్థుల జ్ఞాన సముపార్జనకు పాటుప- డుతున్నారు. అదేవిధంగా క్రీస్ట్ కాలేజ్ లో కూడా బోధిస్తుంటా రు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో, సేవా సంబంధ కార్యక్రమాలలో శ్రీమతి సుధా మూర్ ఎతి ప్పుడూ ముందుంటారు. ఆడవాళ్ళకు సా- ధికారత, గ్రామీణ విద్యా వికాసం, దారిద్ర్య నిర్మూలన, జనబా- హు- ళ్యానికి ఆరోగ్యమందించడం (అందరికీ ఆరోగ్యం) - ఇలా ఎన్నో విశేషాలు ఆమె చేపట్టే కార్యక్ర- మాల్లో చోటు చేసుకుంటాయి. స్వచ్ఛ భారత్ ను అభివృద్ధి పర- చడానికి, అమలు చేయడానికి, ప్రజలకు మరుగుదొడ్ల సదుపా- యానికి, తన వంతుగా అనేక నిర్మాణాల్లో చేయుతనందించా- రు. వరద బాధితులకు సహాయ పడటంలో శ్రీమతి సుధామూర్తి ఎప్పుడూ ముందుంటారు. కన్నడ భాషలోనూ, ఇంగ్లీష్ భాషలోనూ విస్తృతంగా రచనలు చేశారు. ఎన్నో కథలను, వివిధ కోణాలు స్పృశిస్తూ శ్రీమతి సుధా మూర్తి వ్రాసారు. ఆమె కథావస్తువులు జన బాహుళ్యం నుంచే తీసుకో- బడ్డా యి. ఆమె బాల్యం, ఆదరణ, ఆత్మీయత, దానధర్మాలు ఆమె ఆలోచనలు. దాతృత్వం, సామాజిక స్పృహను తట్టి చూపే అనేక అంశాలు కథా- వస్తువు- లుగా ఆమె రచనలు సాగాయి. ఆమె కన్నడంలో వ్రాసిన అనేక కథలు ఇంగ్లీష్ లోకి తర్జుమా చేయబడ్డాయి. కొన్ని, టీవీ సీ- రియల్స్ గా వెలుగు చూశాయి. చిన్న పిల్లలకై ఎన్నో కథలు ప్ర- త్యేకంగా వ్రాసారు. కన్నడంలో- నూ, ఇంగ్లీషు లోనూ ఎన్నో ఫిక్షన్ రచనలు చేశారు. ఆమె పుస్తకాలు ప్రముఖంగా పే త పెంగ్విన్ సంస థ ద్వారా విడుదల కాబడ్డాయి. కన్నడ భాషలో ఆమె వ్రాసిన పుస్త- కాల్లో ప్రముఖమై నవి: 1) డాలర్ సోస్ 2) కావేరీ ఇంద మెకానిగే 3) రుద 4) హక్కియ తెరదల్లి 5) గుత్తోం ద హేలువే... మొద- లైనవి. ఆమె వ్రాసిన పుస్తకాల- లో ల్లో ప్రముఖమైనది - How I taught my grandmother to read and other stories. ఈ పుస్తకం బహుళ జనాదరణ పొందడమే కాకుండా 15 ఇతర భాషల్లో- కి అనువదించబడింది. తన మాతామహుల తో. పితామ- హులతో - 20 సామాజిక విలువల మాసపత్రిక మార్చి 2019 హక్కు నూ బాల్యంలో గడిపిన మధుర స్మృతుల సమాహారమే ఈ పుస్తకం ప్రధానాంశం. House of Cards పేరు గల ఆమె వ్రాసిన మొట్టమొదటి నవల ఒక డాక్టరు, అతని భార్య మధ్య చెలరేగే భా- వోద్వేగ అంతర్మథనం ఈ నవల

కథావస్తువు. శ్రీమతి సుధామూర్తి చదువుకునే రోజులనుంచీ ఎన్నో గొప్ప ప్రతిష్ఠాత్మక అవార్డులు గెలుచుకున్నారు. అనంతరం 2004 లో చెన్నై లో గల ప్రతిష్టాత్మక రాజ్యలక్ష్మీ ఫౌండేషన్ వారి రాజ్యలక్ష్మి అవార్డును స్వంతం చేసుకున్నారు. సాంఘిక, సామాజిక సేవలో అత్యంత ప్రతిభను చూపినందుకు ఆమె ఈ అవార్డుకు ఎంపిక అయ్యారు. 2006 లో భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. వారి రచనలకు డాక్టరేట్ కూడా సాధించుకున్నారు. ఒక భారతీయ సంఘ సేవకురాలిగా, రచయిత్రిగా పేరొందిన శ్రీమతి సుధా మూర్తి కంప్యూటర్ ఇంజనీర్ గా జీవితాన్ని ప్రారంభించి, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మరియు గేట్స్ ఫౌండేషన్ ప్రజారోగ్య విభాగాలలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. ఆమె పలు అనాధ ఆశ్రమాలు ప్రారంభించారు. గామీణాభివృద్ధికి సహకరించారు. కర్ణాటకలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్ లు అందించి, త ద్వారా పేద విద్యార్థులు కంప్యూటర్ విద్య నేర్చుకునే అవకాశం కల్పించారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో భారతీయ గ్రంధాలతో The




Murthy Classical Library of India ప్రారంభించారు. తన వృత్తి జీవితంతో పాటు ఈ తి మె ఒక మంచి కంప్యూటర్ సైన్స్ ఉపాధ్యాయులు. కాల్పనిక రచనలు చేయడంలో బహు దిట్ట . ఈమె రచించిన కన్నడ నవల 'డాలర్ సోసే' (డాలర్ కోడలు) ఆంగ్లం లో 'డాలర్ బహు' గా అనువదింపబడటమే కాకుండా 2001 లో జీ టీవీ లో ధారావాహికంగా ప్రసారమయ్యింది. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ద్వారా హెచ్ ఆర్ కాదిం దివాన్ బిల్డిం గ్ హౌసింగ్ మరియు ఐ.ఐ.టి కాన్పూర్ లో కంప్యూటర్ సైన్స్ విభాగాలను, జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం లోని నారాయణరావు మెల్గేరి స్మారక న్యాయ కళా- శాలను ప్రారంభించడానికి భూరి విరాళాలను శ్రీమతి సుధా మూర్తి అందించారు. శ్రీమతి సుధా మూర్తి ఇన్ఫోసిస్ ఫౌండేషన్ అధినేతగా పలు సేవలు అందిస్తున్నారు. అలాగే ఇన్ఫోసిస్ మరియు పెట్టుబడిదారీ సంస్థ అయిన కుమరన్ వెంచర్స్ కు ముఖ్య పెట్టుబడి దారుగా వ్యవహరిస్తున్నారు. 2004 లో సామాజిక సేవకు రాజలక్ష్మి పురస్కారము, 2006 లో భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ, సామాజిక సేవ, దాతృత్వం మరియు విద్యా రంగాలలో ఆమె సేవలకు డాక్టరేట్, మనదేశంలో న్యాయ విద్య మరియు ఉపకార వేతనాల అందవేతకు ప్రముఖ న్యాయ వేత్త సంతోష్ త హెగ్డే తో కలిసి గౌరవ న్యాయ డాక్టరేట్ (Honoraray LLD (doctor of laws)), సాహితీసేవ మరియు ఆమె రచనలకు ఆర్ కె నారాయణ్ పురస్కారం ఈమెకు లభించిన ఎన్నో అత్యుతమ పురస్కారాలు కొన్ని మాత్రమే! ఎంతో ప్రాచుర్యం పొంది పదిహేను భాషలలోకి తర్జుమా చేయబడిన How I taught my grandmother to read and other stories మాత్రమే గాక, ఇటీవల రచించిన 'The Day I stopped drinking Milk', 'Wise and otherwise', 'Old man and his God', 'Gently falls the Bakula' మొదలైనవి కూడా బహుళ పాఠకాదరణ పొందిన శ్రీమతి సుధా మూర్తి.

# ఛందస్సులో గణితం

జి. కె. అనంత సురేశ్

ఛందస్సు ఒక మహాసము-




ద్రము. గణితం సముద్రం లోంచి ఉద్భవించిన అపురూపమైన వస్తు వులతో సమానము. కనుక, ఛందస్సులో ఇమిడివున్న గణితాన్ని వెలికితీసే ప్రయత్నం సాగరమథనమే! అయితే, ఛందస్సు వల్లే కొన్ని అద్భుతమైన గణిత అంశాలు కనుగొనబడ్డాయన్న విషయం గమనార్హం. ఇది ప్రాచీన భరతఖండంలోనే జరిగింద-నేది చాలామందికి తెలియక పోవచ్చు. ఒకింత ఛందస్సు, ఇసుమంత గణితం చర్చించ-టం ద్వారా మనం ఛందస్సు లోని ప్రక్రియలు సంయోగ శాస్త్రము (combinatorics), దోష-సవరణ (error-correction) లాంటి కొత్త గణిత అంశాలకు ఎలా దారి తీయగలిగాయో అర్థం చేసుకో- వచ్చు. ఛందస్సు అంటే ఏమిటి? పద్య లక్షణాలను విశదీ-కరించేది. పద్య రచనలో పాటిం-చాల్సిన నియమాలను తెలిపేది. గణ, యతి, ప్రాసలు ఛందస్సుకు మూలాధా- రాలు. యతి, ప్రాస నియమాలు పెక్కులు. వాటిని

## ఛందోమహిమ

క. విద్యలలోపల నుత్తమ
విద్య కవిత్వంబు; మఱి కవిత్వము ఛందో
వేద్యము గావునఁ జెప్పెద
హృద్యంబుగఁ గవితచందమేర్పడఁ గృష్ణా! 3

(అనంతుని ఛందము)

వి. విద్య లన్నిటిలోను కవిత్వ విద్య శ్రేష్ఠమయినది. ఆ కవిత్వ లక్షణము ఛందశ్శాస్త్రములవలననే తెలియును. కావున కవితారీతి తెలియునట్లు ఛందస్సును (పద్యలక్షణమును) సులభముగా బోధపడునట్లు చెప్పెదను.

కేవలం నిర్వచించి, గణాలకు సంబంధించిన వివరణలతోనే ఈ వ్యాసం కొనసాగుతుంది.

పద్యంలోని పంక్తులను పాదాలు అంటాం. పద్యపాదంలోని మొదటి అక్షరాన్ని యతి అంటారు. రెండో అక్షరం ప్రాస. పద్యానికి ఇంపుసొంపులను ఒసగడంలో యతి, ప్రాసలు దోహదం చేస్తాయి. గణం అంటే సమూహం. అది అక్షర సమూహం కావొచ్చు, మాత్రల సమూహం కావొచ్చు. ఇక్కడ "మాత్ర" అంటే ఒక చిన్న కాల కొలమానం అనుకోవా- లి. అది ఒక క్షణం కావొచ్చు, క్షణంలో నాలుగోవంతు కావొచ్చు. ఒక అక్షరాన్ని ఉచ్చరించేందుకు పట్టే కాలం మాత్ర. ఏక కాలపు మాత్ర లఘువు (అంగ్లం లో షార్ట్ సిలబుల్); ద్వికాలపు మాత్ర గురువు (లాంగ్ సిలబుల్). త్రికాలపు మాత్ర ప్లుతము. పొల్లు హల్లుకు (క్, న్, మొదలగునవి) అర్ధమాత్ర చాలు. ఇలా మాత్రలు పలు రకాలు. హ్రస్వాక్షరాలన్నీలఘువులు. అవి దీర్ఘం లేని అచ్చులు (అ, ఇ, ...) కావొచ్చు, హల్లులు (క, ఖ, గ, ...) కావొచ్చు, ద్విత్వాక్షరాలు (క్క, త్త, న్న, ...) కావొచ్చు, లేదా సంయుక్తాక్షరాలు (క్ష, న్య, ...) ేత కావొచ్చు. అరసున్న కలిగిన అక్షరాలు కూడా లఘువులే. అంటే, ఈ అక్షరాలను ఉచ్చరించేందుకు ఏక మాత్ర కాలం చాలు. దీర్ఘాక్షరాలు గురువులు. పూర్ణ బిందువు, విసర్గ, మరియు పొల్లు హల్లులతో కూడిన అక్షరా- లు కూడా గురువులు.

గురువులను ఉచ్చరించేందుకు రెండు మాత్రల కాలం కావాలి. కాకపోతే, చిన్న మలుపు: ద్విత్వాక్షరాని- కి కానీ సంయుక్తాక్షరానికి కానీ ముందున్న అక్షరం, హ్రస్వమైనా అది గురువుగానే పరిగణించబడుతుంది. "ర" కారానికి ఇది వర్తిం చదు. కొన్ని ఉదాహరణలు తీసుకొందాం. "ఛందస్సు" అనే

పదంలో మూడు అక్షరాలున్నాయి. పూర్ణ బిందువు కలిగివుంది కనుక "ఛం" గురువు. "స్సు" కి ముం- దున్నది కనుక, "ద" గురువు. 29 సామాజిక విలువల మాసపత్రిక అక్టోబర్ 2018 "స్సు" హ్రస్వం కనుక లఘువు. వెరసి, "ఛందస్సు" లో గురు- వు-గురువు-లఘువు ఉన్నాయన్న మాట. లఘువుని "I" తో, గురువుని "U" తో సూచిస్తా రు. కనుక, "ఛందస్సు"ని UUI గా సూచిస్తాం . "కార్యక్రమం" నాల్గ క్షరాల పదం. గురులఘువుల పద్ధ తిలో ఇది UIIU. అలాగే "సిరి వెన్నెల"ని II UII గా, "సీతారామ శాస్త్రి"ని UUUI UI గా వ్రాస్తాం . "ఉప్పుకప్పురం- బు" లోనూ, "మేడిపండు చూ- డ"లోనూ UIUIUI ఉన్నాయి. ఈ గురు-లఘువుల లెక్కల్లో, గణితం సహజంగా వచ్చేస్తుం ది.

అదెలాగో చూద్దాం. పద్యాలన్నింటికీ ఒక నిర్ది- ష్టమై న లయ, అంటే తాళం, ఉంటుంది. ప్రతి పద్య పాదం (పంక్తి) సమాన క్తి మై న అక్షరాలనో లేక మాత్రలనో కలిగి ఉంటుంది. పద్యం వ్రాసేటప్పుడు, ఒక పాదంలో ఒక మాత్ర కాలం మిగిలివుంటే ఒక్క లఘువును మాత్రమే ఉంచగలం; I అన్నమాట. రెండు మాత్రల కాలంలో మనకు రెండు విధాలుంటాయి: II లేక U. మూడు మాత్రల కాలంలో మూడు (III, UI, IU) విధాలు. నాల్గు మాత్రల కాలంలో నాల్గు కాదు, ఐదుంటాయి: IIII, IIU, IUI, UII, UU. ఐదు మాత్రల కాలంలో ఎన్నుంటాయి? ఎనిమిది విధాలు ఉంటాయి; ఇలా: IIIII, IIIU, IIUI, IUII, UIII, UUI, UIU, IUU. ఇలా లెక్కవేస్తూ పోతే, మాత్రల కాలం పెరిగేకొద్దీ, దానికి సంబంధించిన సంయోగాలు (combinations) ఒక నిర్దిష్టమై న క్రమంలో పెరుగుతాయి. ఇది గమనించండి: 1, 2, 3, 5, 8, 13, 21, 34, 55, 89, 144, ... మాత్రలు సంయోగాలు 1 1 2 2 3 3 = 2 + 1 4 5 = 3 + 2 5 8 = 5 + 3 6 13 = 8 + 5 7 21 = 13 + 8 8 34 = 21 + 13 9 55 = 34 + 21 10 89 = 55 + 34 .... .....

ఇదే క్రమంలో పోతే, n మాత్రల కాలంలో ఇమిడే సంయోగాలు (n-1) మాత్రల కాలంలోనూ, (n2) మాత్రల కాలంలోనూ ఇమిడే సంయోగాల కూడిక అని మనకు ఇట్టే అగుపిస్తుంది.

గణిత శా- స్త్రంలో ఈ క్రమాన్ని ఈనాడు "ఫి- బొనాచ్చి క్రమం" (Fibonacci sequence) అనే పేరుతో పిలు- స్తా రు. "ఫిబొనాచ్చి" గా పిలవబడే "లియొనార్డో ఆఫ్ పిసా" అనే గణిత శాస్త్రజ్ఞుడు పదమూడో శతాబ్దంనా టి (1175-1250 AD) వాడు.

కానీ, ఈ క్రమం క్రీస్తు పూ- ర్వం (200-100 BC) నాటి పాణిని సమకాలికుడై న పింగళునితో మొదలు, విరహాంక (600-800 AD), గోపాల (1135 AD), హేమచంద్ర (1150 AD) వరకూ ఎంతో మంది మహాకవులకు ఎప్పుడో తెలుసు [1, 2]. అది ఛందస్సుకు సంబంధించినది. పద్య-శ్లో క రచనకు పైన చెప్పిన రీతిలో అత్యవసరమై నది. హేమచంద్ర పైన ప్రస్తా - వించిన సంఖ్యల క్రమం (దీనిని హేమచంద్ర-ఫిబొనాచ్చి క్రమం అనడం సబబు) సమ-మాత్ర పద్య లేక శ్లో క రచనలతో ఎలా ముడిపడి ఉందో చక్కగా నిరూపించారు. ఆ నిరూపణని, శ్లోకంలోని ఒక పంక్తిగా, క్లుప్తంగా, నిగూఢమైన రీతిలో తెలియజేశారు.

ఇలా: "అటువంటి ప్రతీ క్రమం ఒక గురువుతోనో లేక లఘువుతోనో ముగుస్తుం ది". సుస్పష్టమై న ఈ విషయం ఉపపత్తి (నిరూపణ) ఎలా ఔతుందో అని ఫీల్డ్స్ మెడల్ గ్రహీత ప్రొ. మంజుల్ భార్గవ

(Princeton University) తబలా వాయిస్తూ చక్కగా వివ-రించారు [3].

అన్నట్టు, ఫీల్డ్స్ మెడల్ గణిత శా-స్త్రజ్ఞులకి ఇచ్చే నోబెల్ పురస్కారం లాంటిది. హేమచంద్ర ఉపప-త్తి-త్తి ని ఇలా అర్థం చేసుకో-వచ్చు. 30 సామాజిక విలువల మాసపత్రిక అక్టోబర్ 2018 మూడు మాత్రల పదాలు రెండు విధాలుగా వస్తాయి. ఒక మాత్ర పదానికి (అంటే I కి) గురువుని జోడించడం (IU) ఒక విధం. రెండు రెండు మాత్రల పదాలకు (అంటే II, U లకు) చివర్న ఒక లఘువుని జోడించడం (III, UI). ఇలా, మూడు మాత్రల పదాల సంఖ్య, ఒక మరియు రెండు మాత్రల పదాల సంఖ్యల మొత్తం అన్నమాట. ఇంకో ఉదాహ-రణ: పది మాత్రల పదం ఒకటి తీసుకొందాం. అది IIUUIIII అనుకొందాం.

ఇటువంటి పది-మాత్రల పదాలు ఎన్నో ఉంటాయని పైన గమనించాం. అదో పెద్ద సంఖ్య. పది మాత్రలు ఉన్నాయి కనుక, దీన్ని H10 అని సూచిస్తాం . IIUUIIII కి చివర్న ఒక గురువు జోడిస్, పతే న్నెండు మాత్రల పదం IIUUIIIIU వస్తుం ది. ఇప్పుడు పదకొండు మాత్రల పదం IIUUIIIU తీసుకొందాం. ఇటు- వంటివి కూడా ఎన్నో ఉంటాయ్. అది కూడా పెద్ద సంఖ్యే. దానిని H11 అని సూచిస్తాం . IIUUIIIU కి చివర్న ఒక లఘువు జోడిస్తే పన్నెండు మాత్రల పదం IIUUIIIUI వస్తుం ది. ఇప్పుడు ఒక సూక్ష్మ-మై న విషయం గమనించాలి: పన్నెండు మాత్రల పదాల సంఖ్య (H12) పది మరియు పదకొండు సంఖ్యల కూడిక. అంటే, H12 = H10 + H11. ఎందుకంటే, హేమచంద్ర చెప్పి- నట్టు గా, ప్రతి పన్నెండు మాత్రల పదం ఒక గురువు చివర్న ఉన్న పది-మాత్రల పదమో లేక ఒక లఘువు చివరన వున్న పదకొం- డు-మాత్రల పదమో అయ్యుం- డాలి! దీనిని ఒక పునరావృత సూత్రం (recursive formula) గా రాయొచ్చు: Hn = Hn-2 + Hn-1.

n Hn ఉదాహరణలు 1 H1= 1 I 2 H2= 2 II, U 3 H3 = H1 + H2 = 3 III, IU, UI 4 H4 = H2 + H3 = 5 IIII, IIU, IUI, UII, UU 5 H5 = H3 + H4 = 8 IIIII, IIIU, ... ఇలా మొత్తం ఎనిమిది 6 H6 = H4 + H5 = 13 IIIIII, IIIIU, ... ఇలా మొత్తం 13 7 H7 = H5 + H6 = 21 IIIIIII, IIIIIU, ... ఇలా మొత్తం 21 ……… 12 H12 = H10 + H11 = 233 IIIIIIIIIIII, IIIIIIIIIIU, ... ఇలా మొత్తం 233

ఇలా పద్య రచనలో, ఒక అద్భు-తమై న సంఖ్యాక్రమం తా- రసి-ల్లడం సహజమే కదా అని అని-పిస్తుంది . ఇది అలనాటి కవులకు సుస్పష్టం . అన్నట్టు , Hn/Hn-1 నిష్పత్తి, n పెరిగే పత్తి - కొలదీ 1.618... అనే కరణీయ సంఖ్య (irrational number) కి చే-రుతుందని, ఆ సంఖ్య స్వర్ణ ని-ష్పత్తి (golden ratio) గా ప్రసిద్ధి గాం చినదని ఈనాడు జగద్వి-తము. స్వర్ణ నిష్పత్తి జ్ఞాన శాస్త్రం (aesthetics) లో పలుచోట్ల అగు పిస్తుంది. ఛందస్సులోనే కాదు, సంగీత, నాట్య, శిల్ప కళల్లో ఈ ని-ష్పత్తికి విశిష్టత ఉన్నది. ఇంకొంత గణితాన్ని పరిశీలించడాని-కి, ఇంకాస్త ఛందస్సు గురించి చర్చిద్దాం.

ఛందస్సం టే చాలామందికి ఇట్టే గుర్తొచ్చేది "యమాతారాజభా-నసలగం" అనే గుడ్డి గురుతు. ఇందులో కూడా ఎంతో గమ్మత్తైన విషయం ఉంది.

అది తెలుసుకోవాలంటే, పద్య లక్షణాల గురించి కొంత చె- ప్పు-కోవాలి. పద్యాలు మూడు రకాలు:

వృత్త పద్యాలు, జాతి పద్యాలు, మరియు ఉపజాతి పద్యాలు. వృత్తాలు అక్షర గణాలతో కూర్చి-నవి. జాతులు మాత్ర గణాలతో కూర్చినవి. ఉపజాతులు మాత్ర గణాలతో కుర్చినవే కానీ, యతి-ప్రాస నియమాలు లేనివి. మొదట వృత పద్యాల గురించి చర్చిద్దాం . వృత్తాల్లో ముఖ్యంగా మూడక్షరాల గణాలుంటాయి. ప్రతి అక్షరం లఘువు లేక గురువు కావున, అటువంటి మూడక్షరాల గణాలు ఎన్నుంటాయో తెలు-సుకోవాలంటే అదో చిన్న లెక్క ఔతుంది; 23 = 2 × 2 × 2 = 8. ఇలా: III, UUU, UII, IUI, IIU, IUU, UIU, UUI వీటిని మూడు లఘువుల గణం, మూడు గురువుల గణం, ఆది గురువు-గల మూడక్షరాల గణం, ... ఇలా పిలుచుకోవచ్చు.

కానీ వాటికి ఏకాక్షర నామాలు ఇవ్వడం పిలుచుకోవడానికి వసతిగా ఉంటుంది. ఇలా న, మ, భ, జ, స, య, ర, త III, UUU, UII, IUI, IIU, IUU, UIU, UUI మరి, ఇటువంటి ఒక అక్షరం కల పేర్లని గుర్తుం చుకోవడం ఎలా? అందుకే ఉంది "యమా- తా-రాజభానసలగం". దీనికి గురు-లఘువులు వేసి చూద్దాం . I U U U I U I I I U య మా తా రా జ భా న స ల గం "య"తో మొద-లుపెట్టి తర్వాతి మూడు సంజ్ఞ ఇలు తీసికొంటే య-గణం (IUU) వస్తుంది . "మా"తో మొదలుపె-ట్టి అ తర్వాతి మూడు సంజ్ఞ ఇలు తీసికొంటే మ-గణం (UUU) వస్తుంది . ఇలా, స-గణం వరకూ ఎంచక్కా అన్నీ వచ్చేస్తాయి. "లగం" తీసేసి, "యమాతారా-జభానస" వర్తు లా- కారంలో అమరిస్తే, స-గణం ఏ స్తే ఇబ్బంది లేకుండా వచ్చేస్తుంది . ఈ గుడ్డి గురుతు ప్రత్యేకత ఏమంటే, ప్రతి మూ- డక్షరాల పదం ఒకే సారి కలిగి ఎనిమిది గణాలను ఎని-మిదక్షరాల పదంలో ఇమడ్చడం. ఇదే కాదు, ఇటువంటి పదం ఇంకోటి ఉంది: "యమాతాభాన-సజరా". ఇది కూడా పన్జేస్తుంది . కానీ, ఇది వాడుకలో లేదు. ఎందుకంటే, సగటు తెలుగు మాష్టర్స్ గణితం గురించి పట్టిం చు కోరు; గణితం మాస్టర్స్ ఛం-దస్సులో చొఅవ తీసుకోరు! నిజానికి రెండే ఉన్నాయి.

అది ఈ రెండేనా, ఇంకా వేరేవి ఉన్నాయా? నిజానికి రెండే ఉన్నాయి. అది ఎలా నిరూపించ-డం? అందుకు రేఖాచిత్ర సిద్ధాం త గణితము (graph theory) అవసరం. ఈ క్రింది గ్రాఫ్ గమ-నించండి. య-గణం (IUU) నుంచీ ముందున్న లఘువుని తీసేసి, చివర్న గురువుని జోడిస్తే మ-గణం (UUU) స్తే వస్తుంది. కనుక, య-గణం నుంచీ మ-గణానికి బాణం గుర్తుంది . అలాగే, గురువుకి బదులు లఘువును జోడిస్తే త-గణం వ స్తే స్తుంది . దానికి ఓ బాణం గుర్తు "య" నుంచీ "తా"కు.

ఇలా అన్ని బాణం గుర్తులూ ఏ గణం నుంచీ ఏ ఇతర రెండు గణాలకు వెళ్ళవచ్చో సూచిస్తాయి. "మ" మరియు "న" గణాలకు, ఒక్కటే రీతి ఉంది. ఎందుకంటే, మ-గణంలోని మొదటి గురువు తీసి చివర్న ఇంకో గురువు జోడిస్తే, మ-గణమే వస్తుంది . అలాగే, న-గణం కూడా. అందుకే అ రెండింటికీ, ఒక్కో వర్తు లాకార బాణం గుర్తు సూచింపబడింది.

ఇటువంటి గ్రాఫ్ కి directed graph లేదా di-graph అని పేరు. ఇప్పుడు లెక్క కట్టండి: అన్ని గణాలను ఒక్కసారి మాత్రమే స్పృశించి, అన్నింటినీ స్పృశించే దారులు (paths) ఎన్నున్నాయ్? రెండే!

ఇలా: రెండక్షరాల గణాలు కూడా ఉంటాయి వృత్త పద్యా-

ల్లో. అవి: "లా" (II), "గా" (UU), "హ" (UI), మరియు "వ" (IU) గణాలు. ఇవన్నీ ఒక నాలుగక్షరాల "గుడ్డి గురుతు" పదంలో ఒకేసారి వచ్చేలా చాలా తేలికగా చేయొచ్చు. అది "హాలవగా" (UIIU లను వర్తు లాకారంలో అమర్చాలి).

అన్నట్లు, ఈ ఒక్క అమరిక మాత్రమే సాధ్యం. పైన చెప్పిన విధంగా di-graph తో నిరూపించవచ్చు. మరి నాలుగు గణాల పదాలో? రెండు అక్షరాలతో (అంటే, లఘువు మరియు గురువులతో) 24 = 2 × 2 × 2 × 2 = 16 నాలుగు గణాల పదాలుంటాయి. వాటి పట్టీని తయారుచేసేందుకు క్రీస్తు పుర్వంలోనే పింగళ మహాకవి (గణితంలో దిట్ట కూడా) సులభమైన నిర్మాణ ప్రక్రియ (algorithm) రూపొందించాడు. మూడక్షరాల పదాలకు (అవి ఎనిమిది వున్నాయి కదా!), చివర్న లఘువు లేదా గురువు చేర్చడమే! ఈ క్రింది చిత్రంలో చూపిన విధంగా, మనకు పదహారు నాలుగక్షరాల గణాలు వస్తాయి: యగ, మగ, తగ, రగ, జగ, భగ, నగ, సగ, యల, మల, తల, రల, జల, భల, నల, మరియు సల. ఇవన్నీ ఒక్కసారే ఇమిడేలా ఉండే పదహారు అక్షరాల పదాలు పదహారు ఉన్నాయి. ఒకటి మాత్రం క్రింద వర్తు లా- కారంలో చూపబడింది. మొదటిది " " యమాతారాజభానస ", రెండోది "యమాతాభానసజరా" ఇస్తాయి. మరే విధంగానూ ఇది సాధ్యం కాదు. ఇదే నిరూపణ!

ఇటువంటి వర్తు లాకార పదాలను డి బ్రూయిన్ (de Bruin) క్రమాలు అంటారు ఈనాడు. ఇవి మొట్టమొదట కనుగొనబడింది ఛందస్సులోనే. పింగళి గారికే ఆ ఖ్యాతి దక్కాలి. అవి ఎన్నుంటాయన్నదానికి ఒక గణిత సూత్రం కూడా వుంది (పైన చూడండి). "n = 1", అంటే, ఒక్క అక్షర పదం ఒక్కటే (I లేక U); రెండక్షరాల పదాలకు కూడా ఒక్కటే (IU); ముందు వివరించిన విధంగా మూడక్షరాల పదాలకు రెండు; ఇలా, పెంచుకొంటూ పోవచ్చు. ఎన్నున్నాయో అలా ఉంచి, మచ్చుకు ఒక్క పదం తయారు చేయాలంటే కూడా, graph theory లో పద్ధతులున్నాయి. ఉదాహరణకి పైన చూపిన నాలుగక్షరాల డి బ్రూయిన్ క్రమం పైన చూపిన graph కి చిన్న మార్పుతో నాలుగక్షరాల డి బ్రూయిన్ క్రమం కనుగొనవచ్చు. ఇక్కడ య-గణం నుంచీ మ-గణానికి వెళ్ళే దారిలో బాణం గురుతుపై ఒక గురువును జోడించాం. ఇలాగే, అన్ని బాణం గురుతులపై లఘువో, గురువో చేరాయి. ఇప్పుడు, నాలుగక్షరాల గుడ్డి గురుతు పదం కావాలంటే graph లోని బాణం గురుతులన్నింటి ద్వారా ఒక్కసారి మాత్రమే వెళ్ళే దారి కనుగొనాలి.

అలాంటి దారి ఒకటి మాత్రమే చూపబడింది పై చిత్రంలో. ఇంకా 15 పెద్ద కష్టం లేకుండా గీసెయొచ్చు. గణితంలో ఇంత గమ్మత్తుందని, ఛందస్సులో ఇంత గణితం ఇమిడి ఉన్నదనడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. ఎంత చెప్పినా కొంత మిగిలేంత విషయం ఇది! "యమాతారాజభానసలగం" వరకూ వచ్చి ఉత్పలమాల, చంపకమాలల గురించి ప్రస్తావించకపోతే ఎలా? కనుక అదీ కొంత. పారిజాతాపహరణం లోని తిమ్మనగారి పద్యమొకటి తీసుకొందాం. ఈ పద్యంలో సత్యభామ ఆక్రోశం, ఆవేదన హృద్యంగా వరిర్ణ పబడ్డాయి. ఇది చంపకమాల వృత పద్యం.

ఇందులోని నాలుగు పంక్తులు "న జ భ జ జ జ ర" గణాలను కలిగి ఉంటాయి. ఇంకొన్ని వృత ప ద్యాలలోని గణ క్రమాలు

కూడా క్రింద చూడొచ్చు. ఇటువంటివి ఎన్నో ఉన్నాయి. ప్రతి దానిలోనూ ఒక ప్రత్యేకమైన నలయ ఉంటుంది. ఉదాహరణకు, ప్రతి పంక్తిలోను క్తి నాలుగు యగణాలుగల "భుజంగ ప్రయాతం-"లో పాము కదలికలోని లయ కనిపిస్తుంది ; రాగయుక్తంగా చదివితే ఆ లయ వినిపిస్తుంది . కానీ, చాలా మంది కవులు కొన్ని-వృత్తరీతులను మాత్రమే వాడారు. అది వారి అభిరుచి. ఇకపోతే, జాతి మరియు ఉపజాతి పద్యాలు మాత్రా సమక నిబద్ధములు. అంటే, ముందు తెలిపిన రీతిలో సమమైన కాల పరిమాణంగల గణాలను కలిగి ఉంటాయి.

కందము, ద్విపద, తరువోజ, రగడలు జాతి పద్యాలకు ఉదాహరణలు. ఆటవెలది, తేటగీతి, సీసము ఉపజాతి పద్యాలకు ఉదాహరణలు. వీటి గణ నియమాలు గుర్తుంచుకోవడానికి ఆయా పద్య రీతులలోనే చక్కని పద్యాలున్నాయి. ఇవి రాయాలంటే ఎంతోకొంత గణిత ప్రావీణ్యం అవసరం. ఇవి గమనించండి:

ఇంద్ర, సూర్య గణాలు ఏవో తెలుపటానికి ఒక పద్యం. ఆటవెలది, తేటగీతి పద్య లక్షణాలను తెలిపేందు- కు ఇంకో పద్యం. అన్నట్టు, వేమన పద్యాలు ఆటవెలదిలో ఉంటాయి. చివరగా, జాతి పద్యమైన "రగడ" రీతి గురించి కొంత చెప్పాలి. రగడ పద్యాల గురించి జె. కె. మోహన రావు గారు మంచి వ్యాసం వ్రాశారు [4].

నాలుగు మాత్రలు నాలుగు సార్లు ఉన్న మధురగతి రగడలో శ్రీశ్రీ విప్లవ కవిత్వమూ, కృష్ణశాస్త్రి భావుకత్వం మధురంగా పండాయనిపిస్తుంది ఈ క్రింది పద్యాలనూ చదివితే.

వీరిరువురికి స్ఫూర్తిదా యకులైన మహాకవి గురజాడ అప్పారావు గారి "ముత్యాలసరం" రీతి వృషభ గతి రగడ అని, ఎద్దు నడక ముత్యాలసరం అయ్యిందని ప్రస్తావించారు జె. కె. మోహన రావు గారు [4].

చెవికి ఇంపుగా వ్రాయటమేనా ఛందస్సు లక్ష్యం? అదే కాదు. అందులో దోష-సవరణ (error-correction) కు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఛందోబద్ధం గా, పకడ్బందీగా వ్రాసిన పద్యాలు చదవటంలో ఏ చిన్న తప్పు దొర్లినా, శ్రోతలు ఇట్టే పట్టేయగలరు, శంకరాభరణం శంకర శాస్త్రి "శారదా!" అని గానంలో శ్రుతి తప్పినప్పుడు పట్టేసినట్టుగా. గణితం మెండుగా ఉన్న లోతైన విషయం ఇది. ఆ వివరాలు ప్రక్కన ఉంచి, ఛందస్సు అవసరాన్ని పద్య రచనలో ఇలా అర్థంచేసుకోవచ్చు. ఒక మనిషి రోడ్డు మీద నడిస్తే వింత కాదు. ఎవరూ ఆసక్తితో చూడరు. అసక్తిలా ఆ నడకను అంత పట్టించుకోరు. అదే ఒక సన్నని త్రాటిపై నడిస్తే, అదో ఆకర్షణ. కళ్ళప్పగించి చూస్తారందరూ. త్రాటిపై నడిచేవారు కూడా చాల జాగరూకతతో, చూసి, చూసి నడుస్తారు.

పద్య రచన త్రాటిపై నడక. ఛందోనియమాలు పాటించాలి. అక్షరాలనూ, పదాలనూ సరిగా తూచి, తూచి వాడాలి.

మనోభావాన్ని నిర్దుష్టంగా అతి తక్కువ అక్షరాల్లో తెలియజేయాలి. ఇవన్నీ పద్యాన్ని లయబద్ధం చేస్తాయి. అలంకార ప్రయోగాలకు వీలు కలిపిస్తాయి. వెరసి, ఛందస్సు పద్య రచనలో క్రమశిక్షణ ఏర్పరుస్తుంది.

గద్య రచనకూ, పద్య రచనకూ ఇదే వ్యత్యాసం. ఛందస్సు వల్లే పద్యాలు, గద్య రచనలకన్నా, ఎక్కువగా గుర్తుంటాయి. కాకపోతే, పద్యాలు అర్థం చేసుకోవడం, గద్యంతో పోలిస్తే, సు-

1) "దీర్ఘాచ్చులు" అన్నీ గురువులు. ఈ దీర్ఘాచ్చులు మొత్తం తొమ్మిది.

U U U U U U U U U
ఉదా : ఆ, ఈ , ఊ, ౠ, ౡ, ఏ , ఐ, ఓ, ఔ = 9

2) దీర్ఘాచ్చులతో కూడిన హల్లులు అన్నీ గురువులు.

U U U U U U U U
ఉదా : కా, గీ , చూ, చౄ, నే , రై, పో, భౌ - మొ॥నవి.

3) విసర్గతో కూడిన అచ్చులూ, హల్లులూ అన్నీ గురువులు.

U U
ఉదా : అః, <u>దుః</u>ఖము , ('దుః' అనే అక్షరం మొత్తం గురువు అవుతుంది.)

4) నిండు సున్నతో కూడిన అక్షరాలన్నీ గురువులు.

UI U I I U U
ఉదా : <u>పం</u>ట, <u>అం</u>దము, : (పం,అం అనేవి గురువులు)

5) పొల్లు హల్లుతో కూడిన అక్షరాలు గురువులు.

APBoardSolutions.com

U U U
ఉదా : <u>నిన్</u>, <u>ఫుల్</u>, అత<u>నిన్</u> (నిన్, ఫుల్ - అనే అక్షరాలు మొత్తం గురువులు. అది ఒకే అక్షరం. అది గురువు.)

6) సంయుక్తాక్షరాలకు, ముందు ఊది పలకబడే అక్షరాలు గురువులు.

U
ఉదా : <u>పు</u>స్తకము 'స్త' అనేది సంయుక్తాక్షరం. దానికి ముందున్న 'పు' - గురువు అవుతుంది. వేరు వేరు హల్లులు కలిసిన అక్షరాలను "సంయుక్తాక్షరాలు" అంటారు.

ఉదా : క్య, త్ర, క్ష - మొదలైనవి సంయుక్తాక్షరాలు.

7) ద్విత్వాక్షరాలకు ముందుండే అక్షరాలు, గురువులు

U U U
ఉదా : <u>అ</u>త్త, <u>న</u>క్క, <u>అ</u>మ్మ ( అ, న, అ, అనేవి గురువులు)

ద్విత్వాక్షరం : ఒకే రకం హల్లులు కలిసిన అక్షరాన్ని 'ద్విత్వాక్షరం' అంటారు.

ఉదా : త్త, క్క, ప్ప, మ్మ - మొ॥నవి ద్విత్వాక్షరాలు. వాటికి ముందున్న అక్షరాలు అ, న, అ - లు గురువులు.

లభతరం కాదు. అందుకే ఈ కాలపు యువతరం పద్యాలకు, ఛందస్సుకు దూరమౌతున్నారే-మో!

ఛందస్సుతో గణితం కలిపి బోధిస్తే, కొంత ప్రయోజనం ఉండవచ్చు. అటు గణితంలోని కొన్ని మెలకువలు తెలుస్తాయి, ఇటు ఛందస్సుతో పరిచయమూ కలుగుతుంది. తద్వారా తెలుగు భాష మరింత కాలం చక్కగా మనగలదు.

పరిశోధనా పత్రాల సూచిక (References)

1. "The so-called Fibonacci numbers in ancient and medieval India", Paramannand Singh, Historia Mathematica, 12 (1985), pp. 229-244. 2. The Sound of Numbers, Rachel W. Hall, http://thesoundofnumbers.com/wp-content/uploads/2017/12/course.pdf 3. Poetry, Daisies and Cobras: Math class with Manjul Bhargava, https://www.youtube.com/watch?v=siFBqH-LaQQ 4. రగడలు – ఛందో విశేషములు (వాసము), జె. కె. మోహన రావు, http://www.andhrabharati.com/bhAshha/ChaMdassu/ragaDalu.html

# సదా చందన చర్చితుడైన నారసింహుని నిలయం సింహాచలం



ఆచార్య మత్స్యరాజ హరగోపాల్



సముద్రమట్టానికి ఎమిమిది వందల అడుగుల ఎత్తున ఉన్న కొండపై సింహాచలం దేవాలయం ఉన్నది. కొండపైకి మెట్లున్నాయి. కింది భాగంలో పుష్కరిణి ఉన్నది. విష్ణుభక్తుడైన ప్రహ్లాదునిపై కోపగించిన హిరణ్యకశ్యపుడు తన కుమారుని సముద్రంలో పడవేసి తలపై సింహాచలకు కొండను ఉంచాడని భక్తుని రక్షింప విష్ణువు ఆ కొండను పక్కకు తప్పించా-



డని తరువాత ప్రహ్లాదుడు ఈ కొండపై స్వామివారిని ప్ర-తిష్టించాడని పౌరాణిక గాథ ఆలయంలోని ముఖమండపంలో కప్పస్తంభం అనే ఒక స్తంభం ఉన్నది. ఈనాటి యాత్రికులు ఎందరో దీన్ని పూజిస్తారు. తద్వారా తమ పశువులు రోగ విముక్తులు కాగలరని వన్య స్త్రీలు సంతానవంతురాండ్రు కాగలరన్న విశ్వాసం ఈనాటికీ ఉంది. గర్భగుడిలో విగ్రహం ఎల్లప్పుడు చందన చర్చితమై ఉంటుంది. హిరణ్యకశ్యపుని దునిమిన తరువాత క్రోధావేశంలో నున్న స్వామివారిని చల్లబరచడానికి శరీరమంతా చందనం పూసారట. అందువల్ల ఈనాటికీ విగ్రహం చందనంచే అలంకరించబడి ఉంటున్నది. సంవత్సరమునకొకమారు వైశాఖ మాసంలో జరిపే చందనయాత్రోత్సవం సందర్భంలో మాత్రమే ఈ చందనాన్ని విగ్రహం నుంచి తీసివేస్తారు. చతురప్రాకారంగా ఉన్న మందిరం గర్భగుడి అత్యున్నతమైన గోపురం ముఖమండపం ఇక్కడి విశేషాలు. 16 స్తంభాలు కలిగిన నాట్యమండపంలో విష్ణుపురాణంలో చెప్పబడిన విధంగా సారంగమలచబడిన శిల్పాలు ఎన్నో ఉన్నాయి. కళ్యాణమండపంలో 96 స్తంభాలపైన శిల్పాలున్నాయి. మత్స్యావతార విష్ణువు, ధన్వంతరి విభిన్నాకృతులలో నర్సింహాస్వామి ఇక్కడ కనిపిస్తారు. ప్రతి సంవత్సరం చైత్రశుక్ల ఏకాదశి (మార్చి, ఏప్రిల్) రోజున ఈ మండపంలో కళ్యాణోత్సవం జరుగుతుంది. స్వామివారికి లక్షలు విలువలు చేసే ఆభరణాలు ఉన్నాయి. ఆలయంలో చారిత్రక శాసనాలున్నాయి. కళింగ దేశాన్ని జయించి క్రీ.శ.1099లో కులుత్తోంగ చోళుడు వ్రాయించిన



శాసనము వేలనాడు రాజైన గోంకుడు క్రీ.శ. 1193 వ్రాయించిన శాసనాలు, 1267లో రెడ్డి రాజుల శాసనాలు దేవాలయ చరిత్రను తెలుపుతున్నాయి. క్రీ.శ. 1516, 1519లలో ఆలయాన్ని దర్శించిన శ్రీ కృ ష్ణ దే వ రా య చక్రవర్తి స్వామి వారికి ఎన్నో ఆభరణాలు చేయించినట్టు తెలుస్తుంది.

ప్రతి సంవత్సరం జరిగే చందన యాత్రకు వేలాది యాత్రికులు ఇక్కడికి వస్తుంటారు. చుట్టూ దట్టమైన అడవులు ప్రకృతి రమణీయత దృష్యాలు ఉండడంవల్ల కళారాధకులకు కూడా ఇది దర్శనీయమైనది.

మన తెలుగు రాష్ట్రంలోని ముఖ్యమైన యాత్రా స్థలాల్లో 'సింహాచలం' కూడా పేర్కొనబడి ఉంటుంది. వసతి గృహాలు, భోజన శాలలున్నాయి. విశాఖపట్టణం నుండి 18 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నందున అక్కడే బసచేసి సింహాచలం దర్శింపవచ్చు

# చమత్కార వాక్కు



ఆదూరి హైమవతి

రామాపురం అనే ఒక చిన్న పల్లెటూర్లో రైతులు ఎక్కువమంది ఉండే వారు. వారు పశువుల పెంపకంతోనే జీవనం సాగించేవారు.పాలు తీసుకెళ్ళి పక్కనే ఉన్న పట్టణంలో అమ్ముకుంటూ, ఉన్న పాటి కొద్ది పొలంలో కాయకూరలు పండించుకుంటూ, చేతనైనవారు వ్యవసాయంచేసుకుంటూ జీవించేవారు. ఆఊర్లో ఇద్దరు పెద్ద ఆసాములు ఉన్నారు. వందేసి ఎకరాల పొలాలూ, తోటలూ ఉండి చాలా పసు సంతతి కలిగి ఉండేవారు. వారి పసువులకు ఏదైనా వైద్య వసతి కావల్సివస్ తమ ట్రాక్టర్లమీద నగరానికి తీసుకెళ్ళి ప్రైవేటు వైద్యుల చేత వైద్యం చేయిం- చుకునేవారు, అత్యవసరమైతే తమ జీపులో ప్రైవేటు వైద్యులను ఇంటికి పిలిపించుకుని వైద్యం చేయించుకునేవారు. అంతేకానీ ఊరివారి గురించీ, ప్రభుత్వ వై- ద్యాశాలఏర్పాటు గురించీకానీ ఆలోచించేవారే కాదు. పైగా వారు పరమ పిసినారివారు.ఒక ఆసామి ఊరికి తూర్పున ఉండేవాడు. ఆయనపేరు లక్ష్మయ్య, ఐతే ఊరి- వారంతా లోభి లక్షయ్య అని- పిలుచుకునే వారు. పిల్లికి బిచ్చంపెట్టడం అతనికి తెలియదు. మరొక ఆసామీ ఊరికి పడమర ఉండేవాడు ఆయనపేరు పాపయ్య, అతడ్నీ అంతా పిసినారి పాపయ్య అని పిలుచుకునే వారు. కాకికి మెతుకులు విదిలించడం కూడా అతనికి పడదు. తమకోసం తప్ప ఇతరులకోసం ఒక్క దమ్మిడీ ఖర్చుపెట్టరు వారిద్దరూనూ. ఒకరంటే ఒకరికి పడేదికాదు, ఉప్పు నిప్పు లాంటిది వారి మనస్తత్వం. వీరిద్దరి మధ్యా సన్నకారు రైతులు అనేక ఇబ్బందులుపడేవారు.. ఇలాఉండగా ఒకమారు ఆ ఊర్లో పశువులకంతా తెలీని జబ్బు వచ్చి, నడవ లేకపోడం, మేత మెయ్యలేకపోడం జరిగింది, నీరసించినేలమీద చతికిలబడిపోయాయి.అంతా పేదలైనందున వైద్యుడు లేనందున చాలా బాధపడసా గారు. ఆ పశువులే వారి ఆస్థీ పాస్థీనీ. ఆఊరి రైతు బిడ్డైన రాము నగరంలో తన మేనత్త వద్దఉండి పశువుల వైద్యుడై అక్కడే ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తు న్నాడు. తండ్రి రాయించిన లేఖ ద్వారా తన ఊరి పశువుల పరిస్థితి తెల్సుకున్న రాము ఒకరోజున నగరం నుండి తన వాహనంలో తన సిబ్బందితో, కావలసిన సరంజామాతో వచ్చాడు. ఆ ఊరి మధ్యన గల రచ్చబండదగ్గర తాను తెచ్చిన షామియానా వేయించి, కావలసిన ఏర్పాట్లు చేసుకుని ఊరిపేదరైతుల పశు- వులకు ఆవ్యాధికి వైద్యం చే- యసాగాడు. తనతోవచ్చిన వారి సాయంతో రాత్రింబవళ్ళూ కష్టపడి, మూడు రోజుల్లో ఊర్లో పేదరైతుల పశువులన్నింటికీ వైద్యసేవలు అందిం చాడు. ఒక్కపశువుకూడా మరణించకుండా సమయానికి ఆదుకున్నందుకు ఊరి వారంతా వచ్చి

రాము సేవలను కొనియాడారు. మూడోరోజు రాత్రి పది గంటలకు వైద్యసేవలు అందించినవారం-తా భోజనం చేసి కాస్త విశ్రాంతి గా నడుంవాల్చారు.

ఇంతలో ఊరికి తూర్పున ఉండే లోభి లక్షయ్య పాలేరూ, పడమర ఉండే పిసినారి పాపయ్య పాలేరూ ఒకేమారు వచ్చారు.

"మా పెద్దరైతు లక్షయ్య గారి పశువులకు జబ్బొచ్చి కిందపడి కొట్టుకుంటున్నాయి. వెంటనే బైల్దేరి రా!"అంటూ అధికార-పూర్వకంగా పిలిచాడు లక్షయ్య పాలేరు.

"కాదు కాదు ముందు మా కాపు పాపయ్య పశువులకు వైద్యం సేయాల్సిందే, మా దొర కాడికి రావాలె, లేలే బేగిరా" అంటూ పాపయ్య పాలేరు మొదలె-ట్టాడు. ఇద్దరూ వాదులాడుకో సాగారు. రాము లేచి "చూడండి బాబాయి లూ! నేను డబ్బుతీసు-కుని వై ద్యం చేసే వైద్యుని కాదు. అందువల్ల ఎవరి పశువులైతే రచ్చబండ దగ్గర కొస్తాయో వాటి కంతా వైద్యం చేస్తాను. ఎవ్వరిళ్ళ-కూ రాను. ఊరి రైతుల పశువుల కంతా అలాగే వైద్యం చేసాను. మీ దొరల పశువులకైనా అంతే. వెళ్ళి బండిలో వేసుకురండి" అని చెప్పాడు. ఇద్దరికీ కోపం వచ్చిం-ది."చూస్తాం నీపని" అంటూ వెళ్లా రు.

ఐతే ఆపశువుల రోగం ఎక్కువ-కావటాన ఆ పెదకాపుల తండ్రు లు "మీ పట్టిం పులకూ గొప్పలకూ పోయి పశువుల ప్రాణాలు తీసుకో కండి. తీసుకెళ్ళి వైద్యం చేయిం చండి" అని కోప్పడటాన, వాటిని కాపాడుకోను మరోదారిలేక ఇద్ద రూ తమ తమ ట్రాక్టర్లమీద పశు-వులను వేయించి రచ్చబండ-దగ్గరకూ తోలించారు. రాము ఇద్దరి పశువులకూ తన సిబ్బంది సాయంతో సమయానికి వైద్యం అందించాడు. ఇద్దరి పశువులూ బతికాయి.

ఆ మరునాడు ఉదయాన్నే ఆ పశువులకు ఇంకా వేయాల్సిన మందులగురించీ చెప్పను ముందుగా పిసినారి కామయ్య ఇంటి కెళ్ళాడు రాము. "బాబయ్యా! ఆ లక్షయ్య ఇలా తన పశువులన్నీ జబ్బు బారినపడకుండా తను ఈ ఊర్లో ఒక పశువై ద్య శాల కట్టి-స్తాట్ట, మీపేరేమై పోను? అతడు వైద్యశాల కట్టిస్తే మీరు అంతే ఖరీదయ్యే పశువైద్యశాలకు పరి-కరాలు, మందులూ సమకూ-ర్చండి. మీరేం తక్కువ వారా? అతడి ఫోటో పేరుతో పాటుగా మీ ఫోటో పేరూ పెద్దగా వ్రాయిస్తాను, నేనే ఇక్కడ వైద్యునిగా వస్తాను" అనిచెప్పాక, తనకంటే ఎదుటి వానికి పేరు రావడం ఇష్టం లేక కామయ్య అంగీకరించాడు.

అలాగే లక్షమయ్య దగ్గరకె-ళ్ళి మాట్లాడాడు రాము. దాంతో అతడూ తన వైరి పేరు ఒక్కటే అంతా చెప్పుకోడం ఇష్టపడక అంగీకరించాడు.

అలా ఇద్దరినీ ఒప్పించి వైద్యశాల కట్టించి, పరికరాలూ తెప్పించి పేర్లూ వ్రాయించి, ఫోటోలు పెట్టిం చి, మంత్రులను పిలిపించి ప్రా-రంభోత్సవం చేయించాడు.

తానే ఆ ఊరికి వైద్యునిగా వచ్చాడు. నోరులేని జీవాలను కాపాడను రామూ వేసిన పధకం ఫలించి ఊరి పేదరైతుల బాధలు తీరాయి.

ఎంతోకాలంగా ఉన్న ఆ ఊరి సమస్య అలా రాము మంచి మాటలవలన, చాకచక్యంవలన తీరి నందుకు ఊరి రైతులంతా ఆనందించారు. రోజూ ఇద్దరు లోభులూ అటూకేసి వచ్చి తమ-ఫోటోలు చూసుకుని ఆనందిస్తూ పరస్పరం పలకరించుకుంటూ వైరం మరచారు.





RNI No. TELTEL/2011/39497 APRIL 2023 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st April Date of Posting:8th April



Published, Edited and Printed by T Shanti at Flat No. 45058, Janapriya Utopia, Hyderguda, Attapur, Hyderabad-500048. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001.